SAMAYAM

epaper.samayamdaily.net APTEL/2006/18267

# సమయం

మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న సమయం న్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను.

ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.

జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారీగా ఆర్సీ ఇంచార్జీలు, మండలాల వారీగా విలేకరులు కావలెను. సీనియర్లకు ప్రాధాన్యం కొత్తవారికి అవకాశం ఉంటుంది.

ఫోన్ నెం : 99483 13985/ 89789 60131

సంపుటి : 18 సంచిక : 227 ఎడిటర్ : విక్రం కుమార్ శనివారం 26 ఏప్రిల్ 2025 ప్రచురణ : హైదరాబాద్ పేజీలు: 8 వెల: రూ.5



## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

- భారత్ సమ్మిట్‌లో తెలంగాణకు పెట్టుబడులను ఆహ్వానించాం
- ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క

**సమయం న్యూస్, హైదరాబాద్:** తెలంగాణలో జరుగుతున్న అభివృద్ధిని, సంక్షేమాన్ని భారత్ సమ్మిట్ వేదికగా ప్రపంచానికి చాటిచెప్పామంటూ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. శుక్రవారం నోవాటెల్ హోటల్‌లో మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, కేంద్ర మాజీ మంత్రి సల్మాన్‌ఖుర్షీద్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, భారత్ సమ్మిట్ కన్వీనర్

తరువాయి 2లో



# మరోసారి పాక్‌ను ఓడించాలి

- ప్రధాని మోదీ... ఇందిరను ఆదర్శంగా తీసుకోవాలి
- పహల్గాం ఉగ్రదాడి హేయమైన చర్య: సీఎం రేవంత్‌రెడ్డి
- పీపుల్స్ ప్లాజా నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు కొవ్వొత్తుల ర్యాలీ

**సమయం న్యూస్, హైదరాబాద్:** పహల్గాంలో పర్యాటకులపై పాకిస్థాన్ ప్రేరేపిత ఉగ్రవాదులు జరిపిన పాశవిక దాడిని ఖండిస్తున్నామని ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకొని మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలని, పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలని ప్రధాని మోదీకి సూచించారు. ఉగ్రవాదుల దాడిలో మరణించి నవారికి నివాళిగా, బాధితులకు సంతాప సూచకంగా హైదరాబాద్‌లోని నెక్లెస్ రోడ్ పీపుల్స్ ప్లాజా

తరువాయి 2లో

## నేడు పోప్ అంత్యక్రియలు

- రోమ్‌కు చేరుకొన్న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము

రోమ్: వాటికన్ సిటీలోని సెయింట్ పీటర్స్ స్క్వేర్‌లో శనివారం పోప్ ఫ్రాన్సిస్ (88) అంత్యక్రియలు జరగనున్నాయి. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము శుక్రవారమే రోమ్‌కు చేరుకున్నారు. గత సోమవారం మృతిచెందిన పోప్ అంత్యక్రియలకు ప్రపంచ దేశాల అధినేతలు,

తరువాయి 2లో






## బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

- రాజీవ్ యువ వికాసంలో తప్పనిసరిగా అమలు

**సమయం న్యూస్, హైదరాబాద్:** రాజీవ్ యువ వికాసం పథకం కింద మంజూరు చేసే యూనిట్లకు బ్యాంకు లింకేజీని ప్రభుత్వం తప్పనిసరి చేసింది. రాయితీ పోను మిగతా వాటా భరించేందుకు లబ్ధిదారు సిద్ధంగా ఉన్నా యూనిట్లు మంజూరు చేయకూడదని నిర్ణయించింది. పథకం అమల్లో పారదర్శకత పెంచేందుకు, నిధులు పక్కదారి పట్టకుండా ఉండేందుకు ఈ నిర్ణయం తీసుకుంది. ఇటీవల ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ జిల్లా సంక్షేమాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఈ మేరకు స్పష్టత ఇచ్చింది. క్షేత్ర స్థాయిలో పరిశీలన తర్వాత అర్హుల జాబితాను బ్యాంకర్లకు పంపించి, ఆ యూనిట్లకు బ్యాంకు లింకేజీ తప్పనిసరి చేయాలని సూచించింది.

తరువాయి 2లో

## భూముల చిక్కులకు చెక్..

- పైలట్ మండలాల్లో 30 శాతం సాదాబైనామా సమస్యలు
- జూన్ 2లోపు ఆ మండలాల్లో సమస్యలు తీర్చేస్తాం
- జూన్ 2-ఆగస్టు 15 మధ్య రెవెన్యూ సదస్సులు



2లో

- ప్రధానికి వివరించిన సీఎం చంద్రబాబు
- పునఃప్రారంభానికి రావాలని మోదీకి ఆహ్వానం
- రాజధాని నిర్మాణంపై ప్రజెంటేషన్
- తన ఆలోచనలను పంచుకున్న ప్రధాని..
- పచ్చదనం విస్తరణకు పెద్దపీట వేయాలని సూచన
- ప్రపంచస్థాయి రాజధాని నిర్మిస్తామన్న సీఎం
- ఉగ్రవాద నిర్మూలన చర్యలకు సంపూర్ణ మద్దతు

# అక్షయపాత్ర అమరావతి

**సమయం న్యూస్, అమరావతి:** ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం ప్రధాని నరేంద్రమోదీతో సుదీర్ఘంగా సమావేశమయ్యారు. రాజధాని అమరావతి పనులను ప్రారంభించడానికి రావాలంటూ ఆహ్వానం పలికారు. శుక్రవారం సాయంత్రం 4.30 గంటలకు లోక కల్యాణ్ మార్గ్‌లోని ప్రధాని నివాసానికి చేరుకున్న చంద్రబాబు ఆయనతో 1.15 గంటల పాటు సమావేశమయ్యారు. అమరావతి పునఃప్రారంభం 2025తో కూడిన ఆహ్వాన పత్రాన్ని సమర్పించి రాష్ట్ర రాజధానిని భవిష్యత్తు అవసరాలు తీర్చే నగరంగా ఎలా తీర్చిదిద్దనున్నదీ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. అమరావతిని రాష్ట్రంలోని 26 జిల్లాలవాసుల అవసరాలు తీర్చే నగరంగా తీర్చిదిద్దనున్నామని వివరించారు. విద్య, వైద్యం, ఉపాధి

తరువాయి 2లో



## కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా కలిసి పనిచేస్తున్నాం

- మోదీ, చంద్రబాబు నేతృత్వంలో ప్రగతి పథంలో రాష్ట్రం
- ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్



2లో

# మరోసారి పాక్‌ను ఓడించాలి

(మొదటిపేజీ తరువాయి)

నుంచి ఇందిరాగాంధీ విగ్రహం వరకు శుక్రవారం సాయంత్రం కొవ్వొత్తుల ర్యాలీ చేపట్టారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. 'ఇది భావోద్వేగమైన సందర్భం. దేశ సార్వభౌమాధికారాన్ని కాపాడాలని ప్రధాని మోదీకి విజ్ఞప్తి చేస్తున్నా' అని అన్నారు. భారత్.. ప్రశాంతంగా అభివృద్ధి పథంలో వెళ్తుండటాన్ని జీర్ణించుకోలేక దేశంలోకి చొచ్చుకుని వచ్చి పర్యాటకుల ప్రాణాలు తీయడం హేయమైన చర్యగా అభివర్ణించారు. ఇలాంటి దాడులు పునరావృతం కాకుండా కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యహరించాలని కోరారు. రాజకీయాలకు, పార్టీల సిద్ధాంతాలకు అతీతంగా అంతా ఏకమై ఉగ్రవాదంపై పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ విషయంలో కేంద్రానికి సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ రాష్ట్ర ప్రభుత్వం తరపున వేల మందితో ర్యాలీ చేపట్టామని చెప్పారు. ''అందరం ఏకమై ఉగ్రవాదాన్ని అంతమొందించి ప్రపంచానికి ఆదర్శంగా నిలవాలి. దాడికి పాల్పడినవారిని కఠినంగా శిక్షించాలి. మరణించిన వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తున్నా.



ఆయా కుటుంబాలకు అండగా నిలబడతాం. 1967, 1971లలో ఉగ్రవాదులు ఇలాంటి దాడులే చేస్తే ఇందిరాగాంధీ దీటైన జవాబు ఇచ్చారు. ఆ సందర్భంలో ఇందిరాగాంధీని వాజ్‌పేయి దుర్గామాతతో పోల్చారు. దుర్గామాత భక్తులుగా ప్రధాని మోదీ... ఇందిరాగాంధీని ఆదర్శంగా తీసుకోవాలి. కోట్లాది భారతీయులంతా మీకు (మోదీకి) మద్దతుగా ఉన్నారు. మరోసారి పాకిస్థాన్‌ని ఓడించాలి. ఆ దేశాన్ని రెండు ముక్కలు చేయాలి. పాక్ ఆక్రమిత కశ్మీర్ (పీవోకే)ని భారత్‌లో కలపాలి'' అని ముఖ్యమంత్రి పేర్కొన్నారు.

**హాజరైన 100 దేశాల ప్రతినిధులు**

పీపుల్స్ ప్లాజా నుంచి మొదలైన ర్యాలీలో యువకులు, మహిళలు పెద్దఎత్తున పాల్గొన్నారు. జాతీయ జెండా పట్టుకొని పాకిస్థాన్‌కి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ముస్లింలు నలుపు రంగు రిబ్బన్‌లు ధరించి ర్యాలీలో పాల్గొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న 'భారత్ సమ్మిట్'లో పాల్గొనడానికి వచ్చిన సుమారు 100 దేశాల ప్రతినిధులు కొవ్వొత్తుల ర్యాలీలో పాల్గొన్నారు. పాల్గొన్న ప్రజలంతా ఇందిరాగాంధీ విగ్రహం వద్ద సెల్‌ఫోన్‌లో లైట్లు వెలిగించి తమ సంఘీభావం తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నేత, విదేశాంగ శాఖ మాజీ మంత్రి సల్మాన్ ఖుర్షీద్, ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు దామోదర్ రాజనర్సింహ, శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు, సీతక్క, ఎంఐఎం జాతీయ అధ్యక్షుడు, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్ గౌడ్, సీఎస్ శాంతికుమారి, ఎంపీలు చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, అనిల్‌కుమార్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, కుంభం అనిల్‌కుమార్‌రెడ్డి, దానం నాగేందర్, ఎమ్మెల్సీ విజయశాంతి, జీహెచ్‌ఎంసీ మేయర్ విజయలక్ష్మి, కాంగ్రెస్ నేతలు జగ్గారెడ్డి, వి.హనుమంతరావు, మధుయాస్కీ గౌడ్, అంజన్‌కుమార్ యాదవ్, శాప్ ఛైర్మన్ శివసేనారెడ్డి సహా పలువురు పాల్గొన్నారు.

## బ్యాంకు లింకేజీ ఉంటేనే.. యువతకు ఉపాధి యూనిట్లు

(మొదటిపేజీ తరువాయి)

యువ వికాసం పథకం కింద రాష్ట్రవ్యాప్తంగా 16.23 లక్షల దరఖాస్తులు వచ్చాయి. ఇందులో కేటగిరీ 1 కింద రూ.50 వేల విలువైన యూనిట్‌కు నూరుశాతం రాయితీ ఉంది. బ్యాంకు లింకేజీ లేకుండా ఈ రుణాన్ని అమలు చేయాలని ఇప్పటికే ప్రభుత్వం నిర్ణయించింది. కేటగిరీ 2, 3, 4లలో యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, లబ్ధిదారు వాటా కింద బ్యాంకు రుణం తీసుకోవాలి. కేటగిరీ 2 కింద యూనిట్ వ్యయం రూ.లక్షలో పదిశాతం, కేటగిరీ 3 కింద రూ.లక్ష రూ.2 లక్షల వరకు 20 శాతం, కేటగిరీ 4 కింద రూ.2 లక్షలురూ.4 లక్షల వరకు 30 శాతం చొప్పున బ్యాంకు లింకేజీ తప్పనిసరి. గతంలో బ్యాంకు రుణాలు సకాలంలో మంజూరు కాకపోవడం, తప్పనిసరిగా లబ్ధిదారు ఇచ్చే రుణానికి పూచీకత్తు పెట్టాలని చెప్పడంతో కొందరికి యూనిట్లు మంజూరైనా, రాయితీ విడుదలైనా పథకం అమలు కాలేదు. ఈ తరహా పరిస్థితులను అధిగమించేందుకు యూనిట్ వ్యయంలో రాయితీ తీసివేయగా, మిగతా మొత్తాన్ని సొంతంగా భరిస్తే యూనిట్ మంజూరు చేయాలన్న చర్చ జరిగింది. ఈ తరహా విధానంతో పథకం లక్ష్యం నెరవేరదని, స్వయం ఉపాధి పథకాలు పక్కదారి పట్టే అవకాశాలున్నట్లు ప్రభుత్వం భావించింది. పథకం కింద ఎంపికైన వారికి తప్పనిసరిగా బ్యాంకు రుణం ఇవ్వాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఇటీవల బ్యాంకర్లను ఆదేశించారు. రుణం కింద బ్యాంకులు రూ.1,600 కోట్లు భరిస్తే దాదాపు 5 లక్షల మందికి స్వయం ఉపాధి యూనిట్లు మంజూరవుతాయని తెలిపారు.

**బీసీ సంక్షేమ శాఖకు రూ.4,639.81 కోట్లు విడుదల**

బీసీ సంక్షేమ శాఖ పరిధిలో కల్యాణలక్ష్మి, ఉపకారవేతనాల కోసం ప్రభుత్వం రూ.4,639.81కోట్లు విడుదల చేసింది. కల్యాణలక్ష్మికి రూ.2,173 కోట్లు, బీసీ, ఈబీసీ విద్యార్థుల పోస్టుమెట్రిక్ ఉపకారవేతనాలు, బోధన ఫీజుల కోసం రూ.2,386 కోట్లు, బీసీ విదేశీ విద్యా నిధి పథకానికి రూ.80 కోట్లు ఇచ్చింది.

# భూముల చిక్కులకు చెక్..

'ధరణి' కారణంగా ఎదురైన సమస్యలన్నీ తొలగించి, భూ యజమానులకు భరోసా కల్పించేలా ఆర్వోఆర్ 2025, భూ భారతి చట్టాన్ని తీసుకొచ్చామని మంత్రి తెలిపారు. రైతులకు, పట్టాదారులకు పూర్తిగా రక్షణ కల్పిస్తామని భరోసా ఇచ్చారు. జూన్ 2 లోపు పైలట్ మండలాల్లో రెవెన్యూ సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. జూన్ 2 నుంచి ఆగస్టు 15 వరకు రాష్ట్రంలోని అన్ని మండలాల్లో కొత్త చట్టంపై సదస్సులు నిర్వహిస్తామని, ప్రతి జిల్లా కలెక్టర్ ఉదయం, సాయంత్రం ఒక్కొక్క మండలానికి వెళ్లి అవగాహన కల్పిస్తారని వివరించారు.

* **గతంలోని చట్టాలకు.. ఆర్వోఆర్-2025కు వ్యత్యాసం..**

ఆర్వోఆర్ చట్టాలు 2020కి ముందు వరకు పట్టాదారులకు పూర్తి భద్రత కల్పించేలా అమలయ్యాయి. చిన్నచిన్న తప్పులుంటే సరిదిద్దారు. కానీ ఆర్వోఆర్ 2020, ధరణి ఏర్పాటు చేశాక నిబంధనలను రూపొందించలేదు. మూడు మాడ్యూళ్లతో ధరణిని ప్రారంభించి వాటి సంఖ్య 35 వరకు పెంచారు. వీటితో ఇబ్బందులొస్తే సీసీఎల్‌ఏ, జిల్లా అధికారులకు ఫిర్యాదులు చేసినా ప్రభుత్వం పట్టించుకోలేదు. ఎక్కువ మాడ్యూళ్లతో గందరగోళం లేకుండా భూభారతి చట్టంలో ఆరు మాడ్యూళ్లలోనే అన్ని అంశాలను పొందుపరిచాం. ధరణి కారణంగా ఏ చిన్న భూ సమస్య వచ్చినా సీసీఎల్‌ఏ వరకు రావాల్సి వచ్చేది. జిల్లాల్లో యంత్రాంగానికి అధికారాలు కల్పించలేదు. భూ భారతిలో తహసీల్దారు, ఆర్డీవో, కలెక్టర్ స్థాయిలోనే అధికారాలిచ్చాం. ధరణిలో ఎక్కడా అప్పీల్ చేసుకునే వెసులుబాటు లేదు. కొత్త చట్టంలో ప్రతి స్థాయి నుంచి పై అధికారికి అప్పీల్ చేసే అవకాశం కల్పించాం. సీసీఎల్‌ఏ స్థాయి తరువాత అప్పీలు కోసం ట్రైబ్యునల్‌ను కూడా ఏర్పాటు చేస్తాం. నాలుగు మండలాల పరిధిలో భూభారతి చట్టాన్ని ప్రారంభించాం. వెంకటాపురంలో 3,300, మద్దూరులో 382, నేలకొండపల్లిలో 395, ఎల్లారెడ్డిలో 300 దరఖాస్తులు వచ్చాయి. వీటిపై సమీక్ష నిర్వహించగా 30 శాతం వరకు సాదాబైనామా సమస్యలున్నట్లు తేలింది. తెల్లకాగితాలు, రెవెన్యూ స్టాంపు కాగితాలపై జరిగిన సాదాబైనామా కొనుగోళ్ల క్రమబద్ధీకరణకు గత ప్రభుత్వం ప్రజల నుంచి 9.26 లక్షల దరఖాస్తులు స్వీకరించింది. కానీ, ఆర్వోఆర్ 2020 చట్టంలో ఈ అంశాన్ని చేర్చకపోవడంతో కోర్టు ఈ ప్రక్రియను నిలిపివేసింది. ప్రస్తుతం ఆన్‌లైన్‌లో ఉన్న వాటిని కొత్త చట్టంతో పరిష్కరిస్తాం. భూభారతి ద్వారా పకడ్బందీ వ్యవస్థ ఏర్పాటవుతోంది. గ్రామస్థాయి నుంచీ రెవెన్యూ వ్యవస్థను పటిష్ఠం చేస్తాం. గత ప్రభుత్వంలో సీఎం.. తన బంధువులకు సంబంధించిన ఓ గ్రామంలో రెవెన్యూ అధికారి మాట వినలేదని 10,956 రెవెన్యూ గ్రామాల్లో పనిచేస్తున్న వీఆర్వో, వీఆర్‌ఏలను ఒక్క కలం పోటుతో రద్దు చేసి.. సుమారు 4 వేల మందిని రోడ్డున పడేశారు. మేం, వీరందరికీ న్యాయం చేశాం. భూముల కార్యకలాపాలపై పర్యవేక్షణకు ప్రతి గ్రామానికి ఒక రెవెన్యూ అధికారిని ఏర్పాటు చేస్తున్నాం. ప్రతి రైతు భూమికి భూధార్ (భూ ఆధార్) సంఖ్యను ఇవ్వాలని యోచిస్తున్నాం. భూములకు కచ్చితమైన మ్యాప్‌లు లేకపోవడం దీనికి కొంత ఆటంకంగా ఉంది. మొదటి విడత పైలట్ మండలాల్లో తాత్కాలిక భూధార్ నంబరు జారీ చేశాక రాష్ట్రవ్యాప్తంగా అమలు చేస్తాం. ప్రజలు క్షేత్రస్థాయిలో ఏం కోరుకుంటున్నారని నేను ఇటీవల కలెక్టర్ల కాన్ఫరెన్స్‌లో అడిగాను. భూమి సరిహద్దులతో పాటు మ్యాప్‌తో కూడిన పాస్ పుస్తకాలు కావాలని ప్రజలు రెవెన్యూ సదస్సుల్లో కోరుతున్నారంటూ కలెక్టర్లు వివరించారు. ఇది మంచి పద్ధతి. మా అభిప్రాయాలేవీ ప్రజలపై రుద్దడం లేదు. దీని కోసం సర్వే వ్యవస్థ పటిష్ఠం కావాలి. గత ప్రభుత్వ పాలనలో ఆ వ్యవస్థ క్షీణించింది. ప్రైవేటు లైసెన్సున్న వారు కూడా కలిపితే.. కొన్ని పొరుగు రాష్ట్రాల్లో 10 వేల మందికి పైగా సర్వేయర్లు ఉంటే మన రాష్ట్రంలో 382 మంది మాత్రమే ఉన్నారు. మా ప్రభుత్వం వచ్చాక వెయ్యి మందిని నియమించే ప్రక్రియను ప్రారంభించాం. గణితంతో ఇంటర్ విద్యార్హత ఉన్నవారిని వివిధ పరీక్షల ద్వారా ఎంపిక చేసి సర్వే ఆఫ్ ఇండియా సంస్థతో 90 రోజుల పాటు శిక్షణ ఇప్పిస్తాం. సర్వే రుసుం కూడా పక్క రాష్ట్రాల కన్నా తక్కువగా ఉండేలా చూస్తాం. ధరణి పోర్టల్ లోపాలను సరిచేసి.. దాన్ని ఉన్నతీకరించాం. విదేశీ సంస్థ చేతుల్లో ఉన్న పోర్టల్‌ను ఎన్‌ఐసీకి అప్పగించాం. భూ భారతి పోర్టల్‌ను భవిష్యత్‌కు సరిపోయేలా కొత్త సాంకేతికతతో తీసుకొచ్చేందుకు టెండర్ నిర్వహించి స్వదేశీ సంస్థకు అప్పగిస్తాం. కొత్త సాంకేతికత వచ్చాక ప్రస్తుతం ఉన్న ఆరు మాడ్యూళ్లలో దేనిలో దరఖాస్తు చేసినా సమస్య పరిష్కారం అయ్యేలా ఉంటుంది. జూన్ 2వ తేదీ నుంచి ప్రతి రెవెన్యూ గ్రామంలో భూ భారతి చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయబోతున్నాం. రెవెన్యూ వ్యవస్థే గ్రామాల వద్దకు వస్తుంది. ప్రజలు ఏ అధికారి వద్దకు వెళ్లాల్సిన అవసరం లేదు. రెవెన్యూ అధికారే మీ చేతికి దరఖాస్తు పత్రం ఇస్తారు. అందులో టిక్ పెడితే సమస్య పరిష్కారం అవుతుంది. ప్రజలు ఎక్కడా రూపాయి కూడా ఖర్చు చేయాల్సిన అవసరం ఉండదు. గతంలో గ్రామ మ్యాప్‌లు, నక్షాలు ఉన్నాయి. ప్రస్తుతం గ్రామాలు, పట్టణాల విస్తీర్ణం పెరగడంతో వాటి స్వరూపమే మారిపోయింది. దీనిపై సర్వే ఆఫ్ ఇండియాతో చర్చించాం. రాష్ట్రవ్యాప్తంగా పట్టణ, గ్రామీణ ప్రాంతాలతో కూడిన 10 ప్రాంతాల్లో నమూనా కార్యాచరణ చేపడతాం. ఏరియల్ ఫొటోలు, పాత మ్యాప్‌లు బేరీజు వేసి, సరిహద్దులు నిర్ధరిస్తాం. క్రమేపీ అన్ని రెవెన్యూ గ్రామాల్లో అమలు చేస్తాం.

## అక్షయపాత్ర అమరావతి

(మొదటిపేజీ తరువాయి)



అవకాశాలు కల్పించే అక్షయపాత్రలా తయారు చేయాలన్నది ముఖ్య ఉద్దేశమని చెప్పారు. 2015 అక్టోబరులో ప్రధాని చేతులమీదుగా శంకుస్థాపన చేసుకున్న రాజధాని నిర్మాణం తదనంతర పరిణామాల కారణంగా ఎలా నిలిచిపోయిందీ వివరించారు. ఇప్పుడు కేంద్రం అందిస్తున్న ఆర్థిక చేయూతతో ఎలా పునఃప్రారంభించబోతున్నట్లు వివరించారు. పర్యావరణం, పౌరజీవనం మధ్య సమతౌల్యం పాటిస్తూ రూపొందించిన మాస్టర్‌ప్లాన్ గురించి ప్రధానికి వివరించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ తన ఆలోచనలను పంచుకున్నారు. రాజధాని ప్రాంతంలో పచ్చదనం విస్తరణ కోసం జపాన్‌లో అనుసరిస్తున్న మియావాకి విధానం గురించి చెప్పారు. వేగంగా పచ్చదనం విస్తరింపజేయడానికి ఈ విధానం బాగా ఉపయోగపడుతుందని సూచించారు. వాటన్నింటినీ ఆచరణలో పెడతామని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానికి హామీ ఇచ్చారు. పోలవరం ప్రాజెక్టు పురోగతి గురించి ప్రధాని దృష్టికి తీసుకెళ్లారు. ఆర్థిక ప్యాకేజీ ప్రకటించిన తర్వాత విశాఖ స్టీల్‌ప్లాంట్‌లో ఉత్పత్తి పుంజుకొని క్రమంగా పట్టాలెక్కుతోందని వివరించారు. రైల్వేజోన్ ప్రధాన కార్యాలయ నిర్మాణం, ఎన్టీపీసీ గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్‌కు శంకుస్థాపన చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వపరంగా మద్దతు తెలిపినందుకు కృతజ్ఞతలు చెప్పారు. బీపీసీఎల్ ఆరామ్‌కోల భాగస్వామ్యంతో ఏర్పాటు చేయబోయే ఈ రిఫైనరీ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ఎలా సానుకూల ప్రభావం చూపబోయేదీ చెప్పారు.

**ఉగ్రవాద నిర్మూలనలో కేంద్రానికి మద్దతు**

ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రధానిని కలిసిన వెంటనే పహల్గాం ఉగ్రవాద దాడి గురించి మాట్లాడారు. ఆ దుర్ఘటన అనంతరం తీసుకున్న చర్యలకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ దుర్ఘటనలో ఆంధ్రప్రదేశ్‌కు చెందిన ఇద్దరు ప్రాణాలు కోల్పోయారని చెప్పారు. ఆ కుటుంబాలకు ప్రభుత్వపరంగా అండగా నిలిచినట్లు వివరించారు. దేశభద్రత విషయంలో కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తమ సంపూర్ణ మద్దతు ఉంటుందని హామీ ఇచ్చారు. చంద్రబాబు వెంట కేంద్రమంత్రులు రామ్మోహన్‌నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ నాయకుడు లావు శ్రీకృష్ణదేవరాయలు ఉన్నారు. గతంలో ప్రధానిని కలిసినప్పుడు వేంకటేశ్వరస్వామి విగ్రహాన్ని బహూకరించడం, శాలువాతో గౌరవించడం వంటివి చంద్రబాబు సంప్రదాయంగా పాటించేవారు. పహల్గాంలో ఉగ్ర దాడి నేపథ్యంలో ఈసారి వాటికి దూరంగా ఉన్నారు.

## నేడు పోప్ అంత్యక్రియలు

(మొదటిపేజీ తరువాయి)

ప్రతినిధులు దాదాపు 164 మంది హాజరుకానున్నారు. అమెరికా, ఫ్రాన్స్ అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, మెక్రాన్, బ్రిటన్ ప్రధాని కెయిర్ స్టార్మర్, ఉక్రెయిన్ అధ్యక్షుడు జెలెన్‌స్కీ తదితరులు ఇందులో ఉన్నారు. చెక్కతో చేసిన శవపేటికలో ఉంచిన పోప్ పార్థివదేహాన్ని గత మూడు రోజులుగా దాదాపు 2.50 లక్షలమంది ప్రజలు సందర్శించి నివాళులు అర్పించారు. ఈ ప్రక్రియ ముగిసినట్లు అధికారులు ప్రకటించడంతో ఇంకా వేలాదిమంది నిరాశగా వెనుదిరిగారు. రెండు రోజుల పర్యటన నిమిత్తం ఇక్కడకు వచ్చిన రాష్ట్రపతి ముర్ము బసిలికా ఆఫ్ సెయింట్ పీటర్‌లో పోప్‌కు శ్రద్ధాంజలి ఘటించారు. ముర్ము వెంట కేంద్ర మంత్రులు కిరణ్ రిజిజు, జార్జ్ కురియన్, గోవా డిప్యూటీ స్పీకర్ జోషువా డిసౌజా ఉన్నారు. శనివారం వాటికన్ సిటీలో జరిగే పోప్ అంత్యక్రియల్లో పాల్గొని భారత ప్రభుత్వం, ప్రజల తరపున రాష్ట్రపతి నివాళులు అర్పిస్తారు. దేశాధినేతలు వస్తుండటంతో ఇటలీ ప్రభుత్వం పటిష్ఠమైన భద్రతా ఏర్పాట్లు చేస్తోంది.

## రాష్ట్రంలో 250 మంది పాకిస్థానీయులు

హైదరాబాద్: రాష్ట్రంలో మొత్తం 250 మంది పాకిస్థానీయులు ఉన్నట్లు పోలీసులు లెక్క తేల్చారు. హైదరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో 208 మంది, సైబరాబాద్ పరిధిలో 39 మంది, రాచకొండ పరిధిలో ముగ్గురు ఉన్నట్లు నిర్ధారణకు వచ్చారు. ఇందులో పర్యాటక వీసాలపై వచ్చిన వారి సంఖ్య స్వల్పమే. ఎక్కువ మంది దీర్ఘకాలిక వీసాలపై ఉంటున్నారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన పహల్గాం ఉగ్ర దాడి నేపథ్యంలో మన దేశంలో ఉన్న పాకిస్థానీయుల వీసాలు రద్దు చేస్తున్నట్లు కేంద్రం ప్రకటించిన సంగతి తెలిసిందే. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా స్వయంగా అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులతో మాట్లాడారు. మినహాయింపు ఉన్న వారు, దీర్ఘకాలిక వీసాలపై వచ్చిన వారు మినహా మిగతా వారంతా గడువులోగా పాకిస్థాన్ వెళ్లిపోవాలని డీజీపీ జితేందర్ శుక్రవారం ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు ప్రకటన విడుదల చేశారు. వైద్యపరమైన అవసరాల కోసం వచ్చినవారు ఈ నెల 29, మిగతా వారు ఈ నెల 27లోపు దేశం వదిలి వెళ్లిపోవాలని అందులో స్పష్టం చేశారు.

## కూటమి నేతలమంతా మనస్ఫూర్తిగా కలిసి పనిచేస్తున్నాం

కాకినాడ , పిఠాపురం: 'ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వం..ముఖ్యమంత్రి చంద్రబాబు సారథ్యంలో కూటమి ప్రభుత్వం మాట ఇస్తే నిలబెట్టుకుంటుందని నిరూపిస్తున్నాం. ఆర్థిక ఇబ్బందులను తట్టుకుని మరీ హామీలు నెరవేరుస్తున్నాం.. అభివృద్ధి, ప్రజాసంక్షేమంతో ముందుకెళ్తున్నాం' అని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ స్పష్టం చేశారు. కాకినాడ జిల్లా పిఠాపురం నియోజకవర్గంలో శుక్రవారం పర్యటించిన ఆయన ఉప్పాడలో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలు, చేబ్రోలులో సీతారామస్వామి ఆలయ రథశాల, ప్రాకార మండపాల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. రైతులకు వ్యవసాయ యంత్రాలు, మహిళలకు కుట్టు మిషన్లు అందజేశారు. పిఠాపురంలో సామాజిక వైద్యశాలను 100 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి చేసేందుకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా విలేకర్లతో మాట్లాడుతూ తెదేపా నేత వర్మ, భాజపా, జనసేన నేతలమంతా మనస్ఫూర్తిగా ప్రభుత్వంలో కలిసి పనిచేస్తున్నామన్నారు. శాంతిభద్రతలకు ఎవరైనా విఘాతం కలిగిస్తే పార్టీలతో సంబంధం లేకుండా చర్యలు ఉంటాయని చెప్పారు.

**పిఠాపురంలో గత 9 నెలల్లో..రూ.100 కోట్లతో పనులు**

పిఠాపురం నియోజకవర్గంలో గత 9 నెలల్లో రూ.100 కోట్లపైగా విలువైన అభివృద్ధి పనుల ప్రారంభోత్సవాలు చేశామని పవన్‌కల్యాణ్ తెలిపారు. పిఠాపురం 30 పడకల సామాజిక ఆసుపత్రిని రూ.34 కోట్లతో 100 పడకల ప్రాంతీయ ఆసుపత్రిగా మార్చేందుకు శంకుస్థాపన చేశామన్నారు. యు.కొత్తపల్లిలో రూ.2 కోట్లతో తితిదే కల్యాణ మండపం, గొల్లప్రోలులో 150 ఏళ్ల చరిత్ర ఉన్న సీతారామస్వామి దేవస్థానంలో మందిరం, రథశాలకు రూ.48 లక్షలు, చేబ్రోలులో రూ.1.32 కోట్లతో చేపట్టిన సీతారామస్వామి ఆలయ ప్రాకార మండప పనులకు శంకుస్థాపన చేశామన్నారు. ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ వర్గాల మహిళల ఆర్థికాభివృద్ధికి ఉచిత దర్జీ శిక్షణ ప్రారంభించిందని..పిఠాపురం నియోజకవర్గంలో 3,456 మందికి రూ.8.64 కోట్ల విలువైన కుట్టుమిషన్లు పంపిణీ చేశామన్నారు. 2వేల టార్పాలిన్లు రైతులకు ఉచితంగా ఇచ్చామన్నారు. 50 శాతం రాయితీపై 103 రొటోవేటర్లు, పవర్ టిల్లర్లు, స్ప్రేయర్లు అందజేశామని చెప్పారు. ఉపాధి హామీ పథకం కింద నియోజకవర్గంలో రూ.18.02 కోట్ల విలువైన 31 కి.మీ. పొడవైన 276 సీసీ రోడ్లు.. రూ.3 కోట్లతో 5కి.మీ. బీటీ రోడ్లు.. రూ.8.68 కోట్లతో 431 గోకులాలు ప్రారంభించామన్నారు.

## అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రపంచానికి చాటి చెప్పాం

(మొదటిపేజీ తరువాయి)

పుష్పరాజ్, ఎమ్మెల్యేలు మల్‌రెడ్డి రంగారెడ్డి, రాంమోహన్‌రెడ్డి తదితరులతో కలసి మీడియాతో భట్టి మాట్లాడుతూ... ''ఈ సదస్సు ద్వారా తెలంగాణకు పెట్టుబడులు ఆహ్వానించాం. గతంలో ప్రపంచం మొత్తం రెండు కూటములుగా విడిపోయినప్పుడు నాటి ప్రధాని నెహ్రూ అలీన విధానంతో దిశా నిర్దేశం చేశారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ఆర్థిక, రాజకీయ, సామాజిక అసమానతలు పెరిగి ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. ఈ నేపథ్యంలో అహింస, సత్యం, సామాజిక న్యాయం అనే మూడు ప్రాథమిక మూల సిద్ధాంతాలతో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ భారత్ సమ్మిట్ ద్వారా మరోసారి దిశా నిర్దేశం చేస్తోంది. శాంతి, ప్రగతి కాముకులు, ప్రపంచ న్యాయం కోరుకునే వారు చర్చల్లో పాల్గొన్నారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న ఈ సదస్సు చరిత్రలో నిలిచిపోతుంది. అభివృద్ధి, సంక్షేమం, సామాజిక న్యాయాన్ని మేళవించి కాంగ్రెస్ మూల సిద్ధాంతాలను ముందుకు తీసుకెళుతున్న విధానాన్ని ప్రపంచ ప్రతినిధులకు వివరించగా వారు సంతోషం వ్యక్తంచేశారు. దేశానికే ఆదర్శంగా నిలవబోతున్న తెలంగాణలో పెట్టుబడులు పెట్టాలని వారిని కోరాం. శాంతి, అహింసా మార్గంలో గ్లోబల్ జస్టిస్ సాధనకు కాంగ్రెస్‌తో కలిసి రావాలని పిలుపునిచ్చాం'' అని వివరించారు.

## ఊరు, వాడ దారులు అన్నీ వరంగల్ సభ వైపే : సిద్ధార్థ ముదిరాజ్

* ఒకేఒక్క తెలంగాణ వాదం, నినాదంతో దిగ్విజయంగా 25 సంవత్సరాలుగా తన ప్రస్థానం..
* నిరాటంకంగా కొనసాగడం ఒక్క గులాబీ జెండాకే దక్కిన గౌరవం..
* ఇంకో యాభై ఏళ్ళైనా తెలంగాణకు గులాబీ జెండానే శ్రీ రామ రక్షా కవచం..
* ప్రజాస్వామ్య బద్ధంగా, శాంతియుతంగా జరుపుకునే బీఆర్ఎస్ రజతోత్సవం..
* సగౌరవంగా జరుపుకునే తెలంగాణ ఇంటి పండుగ పర్వం



**అంబర్ పేట, ఏప్రిల్ 25 (సమయం న్యూస్):** స్వతహాగా లక్షలాది మంది తరలి వచ్చి చేయబోతున్నరు విజయవంతం.. ఇదంతా ఈ నెల 27 న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్స్ లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాలని ప్రతి ఒక్క కార్యకర్త సంకల్పం. అంబర్ పేట డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు సిద్దార్థ ముదిరాజ్ వారం రోజుల నుండి అనుచరులతో డివిజన్ పరిధిలోని కార్యకర్తలను తరలించి సభను విజయవంతం చేసేందుకు కార్యకర్తలతో సమావేశమయ్యారు. ప్రతీ ఒక్కరు సభకు వచ్చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నమన్నారు.

## పహాల్గాం ఉగ్రదాడి లో మరణించిన అమరవీరులకు నివాళులర్పించిన కార్పొరేటర్

**అంబర్ పేట, ఏప్రిల్, 25, (సమయం న్యూస్):** అంబర్ పేట్ కార్పొరేటర్ ఇ.విజయ్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో పహల్గాం ఉగ్రదాడిలో మర ణించిన పర్యాటక అమరవీరులకు ఘన నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ ఈరోజు అంబర్ పేట డివిజన్ ముస్లిం సోదరులు, ప్రజలు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి పటేల్ నగర్ చౌరస్తా నుంచి పర్యాటక అమరవీరుల ఆత్మకు శాంతి చేకూరాలని శాంతి ర్యాలీ నిర్వహించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ హిందూ పర్యాటకులను టార్గెట్ చేసి బలి తీసుకున్న ఉగ్రవాదులను ఎట్టి పరిస్థితుల్లో విడిచి పెట్టొద్దని వారికి తగిన గుణపాఠం చెప్పాలని, హిందువులు, ముస్లింలు, క్రైస్తవులు అన్నదమ్ములే వలే నివసిస్తున్న భారతదేశంలో అలజడి సృష్టించాలని భావిస్తున్న ఉగ్రవాదులను పూకటి వేళ్ళతో పెకిలించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పలు పార్టీల నాయకులు ముస్లిం మత పెద్దలు బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జాఫర్, లవంగు ఆంజనేయులు తదితరులున్నారు.



## సీఎం రిలీఫ్ ఫండ్ నిరుపేదలకు వరం

* దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి

**తొగుట . ఏప్రిల్ 25 (సమయం న్యూస్):** తోగుట మండల కేంద్రంలోని 8 లక్షల 77 వేల రూపాయల సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేసిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి తను మాట్లాడుతూ. సీఎం సహాయనిధి నిరుపేదలకు వరం అని ఎన్నడూ లేని విధంగా దుబ్బాక నియోజకవర్గంలో నిరుపేదలకు చెక్కులు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని తెలియజేసారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు అక్కం స్వామి, మాజీ ఎంపీపీ గాంధారి లత నరేందర్ రెడ్డి, దుబ్బాక కాంగ్రెస్ పార్టీ కో ఆర్డనేటర్ విజయ్ రెడ్డి (అమర్) మండల పార్టీ ఉపాధ్యక్షులు బెజ్జనబోయిన అనిల్, సీనియర్ నాయకులు కొండల్ రెడ్డి, మహిపాల్ రెడ్డి, భూపాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, పంది రాజు, కొంగరి నర్సిములు, ఉపలయ్య, భూపాల్ రెడ్డి, శ్రీనకర్ రెడ్డి, దేవునూరి పోచయ్య, ఓలపు నారాయణ, నర్సిములు గౌడ్, జీడిపల్లి స్వామి, sc సెల్ అధ్యక్షులు కృష్ణ, యూత్ కాంగ్రెస్ నాయకులు ప్రవీణ్, భానుచందర్ రావు తదితరులు పాల్గొన్నారు.





## జమ్మూకశ్మీర్‌లో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ఖండించిన బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు దూసరి శ్రీనివాస్ గౌడ్

**అంబర్ పేట, ఏప్రిల్, 25, (సమయం న్యూస్):** ఉగ్ర దాడిలో మరణించిన 26 మంది పర్యటకులకు ఆయన పార్టీ కార్యకర్తలతో కలిసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఉగ్రదాడిలో మరణించిన పర్యటకుల ఆత్మకు శాంతి కలగాలని ఆయన భగవంతుని ప్రార్థించారు. అమాయకుల ప్రాణాలు తీసిన ఉగ్రవాదులను ఎన్ కౌంటర్ చేసి పగ తీర్చుకోవాలని ఆయన కేంద్ర ప్రభుత్వానికి, భద్రత దళాలకు విజ్ఞప్తి చేశారు. అలాగే త్వరలో ప్రారంభమయ్యే అమర్‌నాథ్ యాత్ర నేపథ్యంలో భక్తుల భద్రతపై దృష్టి సారించాలని కేంద్రానికి విజ్ఞప్తి. ఈ కార్యక్రమంలో లింగం గౌడ్, నర్సింగ్ యాదవ్, మల్లేష్ గౌడ్, శివరామకృష్ణ, లక్ష్మణ్ గౌడ్, మహేష్, కుమార్, రజిని, రాజు, పవన్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజలకు ఇబ్బందులు కలిగించే వారిపై చర్యలు తీసుకోవాలి

* ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్):** సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎస్పీ రోహిత్ రాజు అన్నారు. శుక్రవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఇల్లందు పోలీస్ స్టేషన్ ను సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ కు వచ్చిన భాదితుల సమస్యలను తెలుసుకుని తక్షణమే విచారణ చేపట్టి న్యాయం చేకూరేలా చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్లో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కంటికి కనపడకుండా ఆన్లైన్ ద్వారా సైబర్ నేరగాళ్లు చేస్తున్న మోసాలను ఎప్పటికప్పుడు ప్రజలకు వివరించేలా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. బెట్టింగ్ గంజాయి రవాణా వంటి అసాంఘీక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని సూచించారు. సామాన్య ప్రజానీకానికి ఇబ్బందులు కలిగే విధంగా ప్రవర్తించే వ్యక్తులను గుర్తించి అట్టి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు డిఎస్పి చంద్రభాను, సిఐ సత్యనారాయణ, ఎస్సై శ్రీనివాసరెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.






## మల్కాజిగిరిలో మూడవ రోజు చెట్టు కిందనే ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం

**మేడ్చల్ మల్కాజిగిరి ఏప్రిల్ 26 సమయం న్యూస్ :** మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం లేకపోవడం వలన ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వానికి తెలియజేయడానికి వినూత్నంగా నిరసన తెలిపారు స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి. జీహెచ్ఎంసి కార్యాలయం ఎదుట ఉన్న చెట్టు కింద కూర్చొని ప్రజలతో కలిసి ఎమ్మెల్యే ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉండేలా ఒక శాశ్వత క్యాంపు కార్యాలయం ఏర్పాటు చేయాలని ఇప్పటికే ఎన్నిసార్లు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినా, అధికారుల వద్ద విజ్ఞప్తులు చేసినా ఎలాంటి స్పందన లభించలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో చెట్టు కిందే తాత్కాలికంగా క్యాంపు కార్యాలయాన్ని ఏర్పాటు చేసి ప్రజల సమస్యలు స్వయంగా విని పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారు. తమ బాధలు చెప్పుకునేందుకు ఎక్కడికి వెళ్లాలో తెలియక సందిగ్ధంలో ఉన్న మల్కాజిగిరి ప్రజలకు ఇది కొంత ఊరట కలిగించిన విషయమైంది. అదేవిధంగా CMRF చెక్కులు నేరేడ్మెట్ డివిజన్ కు చెందిన ఆరు గురికి రూ.2,00,500, వినాయక నగర్ కు చెందిన 9 మందికి రూ.4,01,500, గౌతమ్ నగర్ డివిజన్ కు చెందిన ఏడుగురికి రూ.2,38,500 మొత్తం 22 మంది లబ్ధిదారులకు రూ.8,60,500 విలువ గల CMRF చెక్కులను ఎమ్మెల్యే గారి చేతుల మీదుగా కార్పొరేటర్ మేకల సునీత రాము యాదవ్ బి ఆర్ ఎస్ ముఖ్య నాయకులతో కలిసి పంపిణీ చేశారు. ఈ యొక్క కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బద్ధం పరశురాం రెడ్డి, రావుల అంజయ్య, జేఏసీ వెంకన్న, మురుగేష్, జీకే హనుమంతరావు, రాము యాదవ్, అమినుద్దీన్, శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదాన్ని తుదముట్టించాలి

* టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్):** దేశంలో ఉగ్రవాదాన్ని తుదముట్టించాలనీ టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కొత్తగూడెం పౌరసమాజం ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన నిరసన దీక్షలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ పహిల్గమ్ ఘటనలో అమాయకులైన పర్యాటకులను అత్యంత కిరాతకంగా కాల్చి చంపడం హేయమైన చర్య అని అన్నారు. దేశంలో అలజడి సృష్టించడానికి మతవిద్వేషాలు రగిలించడానికి ఉగ్రవాదులు చేసిన ఈ ప్రయత్నం ఎట్టి పరిస్థితుల్లో ఫలించబోదని దేశంలో ప్రజలు అందరూ ఈ సంఘటనతో ఐక్యం అవుతున్నారన్నారు. అమాయక ప్రజల ప్రాణాలు బలిగొంటున్న ఉగ్రవాదులను ఈ దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. దేశంలో ఉగ్రవాదులు ప్రవేశించకుండా కేంద్ర ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. 370 ఆర్టికల్ కాశ్మీర్ తదితర అంశాలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు కేంద్ర ప్రభుత్వం నిఘా వ్యవస్థను పటిష్టం చేయాలని భారత్ ను విచ్ఛిన్నం చేయడానికి పక్క దేశాలు ఎన్నో కుట్రలు పన్నుతున్నాయని వీటి నుండి దేశాన్ని కాపాడుకొని ప్రజలను సురక్షితంగా కాపాడటంలో కేంద్ర ప్రభుత్వం విఫలమైందన్నారు. నిఘా వ్యవస్థ నిద్రావస్తలో ఉండకుండా చూడాల్సిన బాధ్యత కేంద్రానిదే అని పేర్కొన్నారు. దేశంలో ప్రతి ఒక్కరూ ఏకతాటిపైకి వచ్చి మతాలకు అతీతంగా రాజకీయాలకు అతీతంగా ఉగ్రవాదులను ఏరివేసేందుకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఉగ్రవాదులను ఈ దేశం నుండి ప్రతి పౌరుడు తరిమికొట్టే విధంగా స్వీయ యుద్ధం చేయాలని ప్రకటించారు. ఉగ్రవాదులను ఎదుర్కొనే విషయంలో దేశ ప్రజలంతా ఐక్యంగా ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు దేవి ప్రసన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు చీకటి కార్తీక్, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు ఆళ్ళ మురళి, నాగేంద్ర త్రివేది, జెవిఎస్ చౌదరి, పెద్దబాబు, సొసైటీ చైర్మన్ మండే వీర హనుమంత్ రావు, సుజాతనగర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు చింతలపూడి రాజశేఖర్, మాజీ ఏఎంసీ చైర్మన్ రాంబాబు, కనకరాజు, కున్సోత్ కిషన్, మాజీ కౌన్సిలర్స్ వై.శ్రీనివాస్ రెడ్డి, తలుగు అనిల్, బాలిశెట్టి సుందర్ రాజ్, మసూద్, నాయకులు కృష్ణార్జునరావు, ఓబీసీ జయప్రకాశ్, బొబ్బల వెంకట్ యాదవ్, చందు తదితరులు పాల్గొన్నారు.






# ఫామ్ పాండ్స్ ద్వారా భూగర్భ జలాల అభివృద్ధి

* రైతులు ఆర్థికంగా ఎదుగుతారు
* జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్):** వ్యవసాయ భూముల్లో ఫామ్ పౌండ్స్ నిర్మాణాల ద్వారా భూగర్భ జలాల అభివృద్ధితోపాటు రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ అన్నారు. శుక్రవారం చంద్రుగొండ పర్యటనలో భాగంగా స్థానికంగా ఉపాధి హామీ పథకంలో రైతు చేపల మడుగు తిరుపతి వ్యవసాయ క్షేత్రంలో 20/20 విస్తీర్ణంలో సుమారు రెండు లక్షల 25 వేల రూపాయల అంచనా వ్యయంతో నిర్మిస్తున్న ఫామ్ పాండ్ నిర్మాణ పనులను కలెక్టర్ పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి రైతు తన వ్యవసాయ క్షేత్రంలో ఈ ఫామ్ పౌండ్ నిర్మాణాలు కచ్చితంగా చేపట్టాలని దీని ద్వారా భూగర్భ జలాలు అభివృద్ధి చెందుతాయి అన్నారు. ఈ ఫామ్ పాండ్



లద్వారా చేపల పెంపకం చేపట్టి రైతులు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా రైతులకు కల్పిస్తున్న ఈ అవకాశాన్ని అందరూ సద్వినియోగం పరుచుకోవాలని కలెక్టర్ సూచించారు. రైతులు ఒక్క పంట పైనే ఆధారపడకుండా అంతర పంటగా చేపల పెంపకం, మునగ, అజోల్ల వంటివి సాగు చేయడం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అని అన్నారు. అనంతరం కలెక్టర్ చేపలమడుగు నాగేంద్ర బాబు అనే రైతు ఉపాధి హామీ పథకం ద్వారా ఒక ఎకరంలో సాగు చేస్తున్న మునగ సాగును పరిశీలించి మునగ సాగు చేయడానికి ముందుకు వచ్చినందుకు రైతుని అభినందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ రైతుకు మునగ సాగులో తీసుకోవలసిన జాగ్రత్తలు పద్ధతులు గురించి వివరించారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఎకరం పొలంలో 1000 మొక్కలను నాటినట్లు ఆయన తెలిపారు. మునగ మొక్కలు నిటారుగా పెరగడం ద్వారా గాలి దుమ్ము వంటి సమయాల్లో మొక్కలు విరిగిపోయే అవకాశం ఉందని కాబట్టి చిన్న ముక్కలుగా ఉన్నప్పుడే తలవిరుపు చేపట్టాలని రైతుకు సూచించారు. మునగ సాగు వలన వచ్చే లాభాలను గురించి వివరించారు. మునగాకు పౌడర్ ద్వారా లాభాలు ఆర్జించవచ్చని రైతులకు తెలిపారు. మునగ సాగు చాలా లాభసాటి పర్యావరణ అనుకూలమైన పంట అని అన్నారు. మునగ ఆకులు కాయలు విత్తనాలు పూలు వేర్లు అన్నింటిలోనూ పోషకాలు సమృద్ధిగా ఉంటాయన్నారు. ఇది చిన్న సన్నకారు రైతులందరికీ ఒక మంచి ఆదాయ మార్గం, ఎందుకంటే దీనికి తక్కువ నీరు కూలీల అవసరం ఉంటుందని అంతేకాకుండా ఎరువులు పురుగు మందులు కూడా ఎక్కువగా వాడాల్సిన అవసరం ఉండదు. తక్కువ విస్తీర్ణంలో సాగు చేసుకుంటారు కాబట్టి కాయలను సులభంగా తకువ కాలంలోనే స్థానిక మార్కెట్లకు తరలించవచ్చు అని కలెక్టర్ తెలిపారు. ఈ పరిశీలనలో కలెక్టర్ వెంట చంద్రుగొండ తాసిల్దార్ సంధ్యారాణి, ఎంపీడీవో అశోక్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## పెద్దమ్మ తల్లి మమ్మల్ని సల్లంగ చూడు తల్లి

* **గుడికందుల పెద్దమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి**

**తొగుట ఏప్రిల్ 25. (సమయం న్యూస్):** పెద్దమ్మ తల్లి మమ్మల్ని సల్లంగా చూడాలని దుబ్బాక ఎమ్మెల్యే కొత్త ప్రభాకర్ రెడ్డి అమ్మవారిని వేడుకున్నారు.. మండలం లోని గుడి కందులలో జరుగుతున్న పెద్దమ్మ తల్లి ఉత్సవాల్లో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ దేవతలతో గ్రామస్తులకు విడదీయరాని అనుబంధం ఉంటుందని,ఏ గ్రామంలో చూసినా గ్రామ దేవతల పండుగలతో కళలాడుతుందన్నారు. ప్రజలంతా ఆయురారోగ్యాలతో, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని కోరుకున్నట్లు తెలిపారు.. అనంతరం ముదిరాజ్ సంఘం, ఆధ్వర్యంలో ఎమ్మెల్యే గారిని ఘనంగా సన్మానించారు. కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ కే హరికృష్ణా రెడ్డి, మాజీ సర్పంచ్ లు మల్లయ్య, రమేష్ గౌడ్, మాజీ రైతుబంధు మండల అధ్యక్షులు బోధనం కనకయ్య, నాయకులు ఎల్లం, కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికుల సంక్షేమంపై దృష్టి సారించాలి

* సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు టీబీజీకేఎస్ ధర్నా
* జిఎం పర్సనల్ వెల్ఫేర్ అధికారినికి వినతిపత్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్):** సింగరేణి కార్మికుల సంక్షేమంపై యాజమాన్యం దృష్టి పెట్టాలని టీబీజీకేఎస్ రాష్ట్ర ముఖ్య ప్రధాన కార్యదర్శి కాపుకృష్ణ, సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసన వీరభద్రం, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య, తుమ్మ శ్రీనివాస్ లు విజ్ఞప్తి చేశారు. కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సింగరేణి హెడ్ ఆఫీస్ ముందు టీబీజీకేఎస్ యూనియన్ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించి సింగరేణి జిఎం వెల్ఫేర్ అధికారిని కవిత నాయుడుకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సింగరేణి సంస్థ పరిరక్షణ నూతన బొగ్గు గనుల ఏర్పాటు సంక్షేమ చర్యలు విస్తృత పరచాలని పేర్కొన్నారు. సింగరేణి సంస్థ ఉనికికే ప్రమాదంగా మారిన బొగ్గు గనుల వేలంలో పాల్గొన వద్దన్నారు. సింగరేణి సంస్థలో మెడికల్ రిఫరల్ విధానాన్ని సులభతరం చేసి కార్మికులకు అనువైన మెడికల్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రామగుండం, కొత్తగూడెం, బెల్లంపల్లి రీజియన్లలో కార్మికుల కుటుంబాలకు రక్షిత మంచినీటి సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ యూనియన్ సంయుక్త కార్యదర్శి వశికర్ల కిరణ్ యూనియన్ సెంట్రల్ కమిటీ సభ్యులు కాగితపు విజయ్ కుమార్, బూర్గుల




రవికుమార్, మాదాసు ఈశ్వర్, కంచర్ల శ్రీనివాస్, ప్రసాద్, మహేందర్, ఫిట్ సెక్రటరీలు జిఎస్ శ్రీనివాస్, పిచ్చయ్య ఆంజనేయులు, సూరజ్, సూర్య నారాయణ, రాజ్ కుమార్, బ్రాంచ్ సెక్రటరీలు, శివ కుమార్, వర్మ, అశోక్, తిరుపతయ్య, కోటేశ్వరరావు, అశోక్, ఉదయ భాస్కర్, శైలేష్, అమరేందర్, అనుదీప్, సూరిబాబు, జన్ని, తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం నాయకులు కార్మిక సోదరులు తదితరులు పాల్గొన్నారు.



## వరంగల్ బహిరంగ సభకి అంబర్ పేట నుండి పెద్ద ఎత్తున తరలి రావాలి

* **కార్పొరేటర్ విజయ్ కుమార్ గౌడ్**

**అంబర్ పేట, ఏప్రిల్,25 (సమయం న్యూస్):** ఈనెల 27న వరంగల్ జిల్లా ఎల్కతుర్తి క్రాస్ రోడ్ లో బిఆర్ఎస్ పార్టీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా నిర్వహించనున్న భారీ బహిరంగ సభకు అంబర్ పెట్ డివిజన్ నుండి కార్యకర్తలు భారీగా తరలిరావాలని తెలియజేసిన అంబర్ పెట్ కార్పొరేటర్ ఈ విజయ్ కుమార్ గౌడ్. ఈ సందర్భంగా కార్పొరేటర్ పటేల్ నగర్ లోని తన కార్యాలయంలో పార్టీ సీనియర్ నాయకులతో సమావేశం నిర్వహించి వారి సలహాలు సూచనలు తీసుకొని ఈనెల 27న నిర్వహించే సభకు పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావాలని, ఎల్లుండి ఉదయం ప్రతి ఒక్క కార్యకర్త వారి ఇంటిపై బిఆర్ఎస్ పార్టీ జెండాలను ఎగురవేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ డివిజన్ అధ్యక్షుడు సిద్ధార్థ ముదిరాజ్ ప్రధాన కార్యదర్శి జాఫర్,లవంగు ఆంజనేయులు పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు

# రుణాల మంజూరిలో అన్ని వర్గాల వారికి న్యాయం చేయండి

* బీసీ వెనుకబడిన కులాల వారి జీవితాల్లో వెలుగులు నింపండి
* ప్రతి దరఖాస్తుదారుడికి లబ్ధి చేకూరాలి
* ఆర్థికంగా ఎదిగేందుకు చేయూతనివ్వాలి
* విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్
* బీసీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టుకి వినతి పత్రం

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్):** రుణాల విషయంలో నిజమైన బీసీలకు అత్యంత వెనుకబడిన కులాల



లబ్ధిదారులకు న్యాయం చేయండి అంటూ బీసీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ మల్లయ్య బట్టుకి శుక్రవారం తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ వినపత్రం అందించి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా బీసీ కార్పొరేషన్ రుణాలకు రాజీవ్ యువశక్తి పథకం కింద అనేకమంది బిసి విద్యార్థులు నిరుద్యోగ యువత బిసి కులాల్లో అత్యంత వెనుకబడినటువంటి మోస్ట్ బ్యాక్వర్డ్ క్లాసెస్ లోని నిరుద్యోగులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని వీరందరికీ రుణాలు అందే విధంగా చూడాలని పేర్కొన్నారు. యువకులు ఉన్నత చదువులు చదువుకొని సొంత కాళ్ళ మీద ప్రభుత్వం అందించే ఆర్థిక సహాయంతో వ్యాపారాలని చేతివృత్తులను అభివృద్ధి చేయడానికి అనేకమంది యువత బిసి కార్పొరేషన్ లోన్లు అప్లై చేసుకున్నారని నీతి నిజాయితీగా పైరవీలకు తావు లేకుండా రాజకీయాల కతీతంగా నిజమైన లబ్ధిదారులకు నిజంగా యూనిట్లు స్థాపించి బిసి బిడ్డలకు విద్యార్థులకు యువతకు మహిళలకు న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం ఆధ్వర్యంలో హైదరాబాదులో బీసీ కార్పొరేషన్ వైస్ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ మల్లయ్య బట్టుని మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం ఇచ్చినట్లు కోట శివశంకర్ తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా బీసీ విద్యార్థులు యువకులు అనేకమంది ఉన్నత చదువులు చదువుకొని నిరుద్యోగులుగా ఉన్నారని వివరించారు. సబ్సిడీ ద్వారా అనేక యూనిట్లను స్థాపించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకొని అవగాహన సదస్సులు ఏర్పాటుచేసి నిజమైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని తెలంగాణ ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ విద్యార్థి యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోట శివశంకర్ మల్లయ్య బట్టుకు విజ్ఞప్తి చేశారు.



## శ్రీ గురు పీఠం దేవాలయాలలో ప్రతిష్టించే సాయిబాబా దత్తాత్రేయ విగ్రహాల ఊరేగింపు

**శివంపేట ఏప్రిల్ 25 (సమయం న్యూస్) :** మెదక్ జిల్లా శివ్వంపేట మండల పరిధిలోని గూడూరు గ్రామంలోని శ్రీగురు పీఠంలోనిర్మిస్తున్న షిరిడి సాయిబాబా దత్తాత్రేయ దేవాలయాలలో ప్ర తిష్ఠించే సాయిబాబా దత్తాత్రేయ విగ్రహాలను గురువారం శివ్వంపేట మండల కేంద్రంలోని రామాలయం నుండి గూడూరు గ్రామంలోని శ్రీ గురు పీఠం వరకు ప్రముఖ పురోహితులు శాస్త్రుల వామన శర్మ ఆధ్వర్యంలో ఊరేగింపుగా తీసుకువెళ్లడం జరిగింది. శ్రీ గురు పీఠం వ్యవ స్థాపక అధ్యక్షులు రాష్ట్ర హైకోర్టు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతుల ఆధ్వర్యంలో ఈ దేవాలయాలు నిర్మించిన విషయం అందరికీ తెలిసింది. సాయిబాబా దత్తాత్రేయ స్వామి ఊరేగింపు శోభయాత్ర అత్యంత వైభవంగా జరిగింది. ప్రముఖులు ప్రజలు భక్తులు సీనియర్ న్యాయవాది శివకుమార్ గౌడ్, సాదరంగా ఆహ్వానించారు. ఈ ఊరేగింపు దైవ సాంప్రదాయ పద్ధతిలో మంత్రోత్సవం మధ్య తీసుకువెళ్లడం జరిగింది. ఈ ఊరేగింపు కార్యక్రమం లోరాష్ట్ర హైకోర్టు న్యాయవాది, జిన్నారం పెద్దగొని శివకుమార్ గౌడ్, మాజీ సర్పంచులు పులిమామిడి స్రవంతి నవీన్ గుప్తా, పత్రాల శ్రీనివాస్ గౌడ్, స్వరాజ్ లక్ష్మి శ్రీనివాస్ గౌడ్, ప్రెస్ క్లబ్ అధ్యక్షులు బొడ్డు రవి గౌరవాధ్యక్షులు ఇసుగారి మల్లేష్, మాజీ ఉపసర్పంచ్ లు రాజీపేట పద్మా వెంకటేష్, ప్రముఖ వ్యాపారవేత్తలు నోముల హనుమంతు గుప్తా, రాజ్యం బిక్షపతి యాదవ్, నాయకులు కొడకంచి శ్రీనివాస్ గౌడ్, వారాల గణేష్,ఇసారపు రాజు గౌడ్, దానబోయిన కృష్ణ, వంజరి గౌరీ శంకర్, బిజిలిపురం సత్తయ్య, బాసంపల్లి ప్రభు లింగం గౌడ్, కమలయ్య గారి వెంకటేష్, కొత్తపేట వెంకటేష్ గౌడ్, భీమనపల్లి మురళి, బల్కంపేట భాస్కర్ కొంతనపలి సత్యనారాయణ గౌడ్ తదితరులు ఉన్నారు.

# ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసి ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ

**మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 సమయం న్యూస్:** జమ్మూ కాశ్మీర్ పహల్గంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా టీజీఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంలో భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మంచిర్యాల పట్టణంలోని టిఎన్జీవో భవనం నుండి బెల్లంపల్లి చౌరస్తా వరకు కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, అనంతరం దాడిలో మృతి చెందిన మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా టిజిఈజేఏసీ జిల్లా చైర్మన్ గడియారం శ్రీహరి మాట్లాడుతూ, భారతీయులపై పాకిస్తాన్ ఉగ్రవాదులు దాడి చేయడం అత్యంత బాధాకరమని తెలిపారు. చనిపోయిన వారి కుటుంబాలకు సానుభూతి తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులు మనోధైర్యంతో ఉండాలని సూచించారు. ప్రభుత్వం నుంచి వారికి




అన్ని రకాల సహాయక సహకారం అందించాలని కోరారు. అదేవిధంగా ఉగ్రవాదులు అత్యంత కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. టీజీఈజెఎసి జిల్లా ప్రధాన కార్యదర్శి కే వనజా రెడ్డి మాట్లాడుతూ, తీవ్రవాదులను అత్యంత కఠినంగా శిక్షించాలని, భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా కాకుండా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర నాయకులు పార్వతి సత్యనారాయణ, జిల్లా అడిషనల్ ప్రధాన కార్యదర్శి కే శంకర్, నాయకులు జి చక్రపాణి, ఎల్ కృష్ణ, ఎస్ వెంకటేశ్వర్లు, ఏ సుభాష్, జి సుమీత్, పి సంజీవ్, ఏ రమేష్, డి వేణుగోపాల్, పి సత్తయ్య బి ప్రభాకర్, శ్రీపతి బాపురావు, పొన్న మల్లయ్య, దుర్గాప్రసాద్, కెవిఎల్ఎన్ మూర్తి, రాజేశ్వర్, భూముల రామ్మోహన్, ఏ సుధాకర్, బి మోహన్, జి రాజా వేణు, సిహెచ్ బాపూ, బి మనోజ్, ఎం జయకృష్ణ, ఎస్ గంగాధర్, బి రవీందర్, ఎస్ కిషన్, బాలకృష్ణ, ఆర్ రవికిరణ్, బి శ్రావణ్ కుమార్, ఏ సునీత, ఎన్ గోపాల్, మోసిన్ అహ్మద్, బి వెంకటరమణ, ఏ సతీష్ కుమార్, జే రామ్ కుమార్, అజార్, తిరుపతి, వెంకటేశం లున్నారు.

# టూరిస్టులను పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలి

*** జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, **ఏప్రిల్ 25(సమయం న్యూస్):** జమ్మూ కాశ్మీర్ లో ని పహల్గాంలో టూరిస్టుల పై ఉగ్రవాదులు దాడి చేసి చంపడం దారుణం చాలా బాధాకరమైన విషయమని ఇలాంటి దారుణానికి కులం మతంతో ఎలాంటి సంబంధం లేదని ఇలాంటి దుర్మార్గులను కఠినంగా శిక్షించాలని జమాతే ఇస్లామి హింద్ రామవరం రుద్రంపూర్ శాఖ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ బాసిత్ అన్నారు. చుంచుపల్లి మండలం రుద్రంపూర్ పంచాయతీలోని మస్జిద్ ఎ ఖుబాలో శుక్రవారం ప్రత్యేక నమాజ్ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఖురాన్ లో అల్లాహ్ ఒక మనిషి ప్రాణాన్ని తీయడం యావత్ మానవాళి ప్రాణం తీసినట్లు అని ఒక మనిషి ప్రాణం కాపాడితే యావత్ మానవాళి ప్రాణం కాపాడినట్లు అని హితబోధ చేశాడన్నారు. హింస ద్వారా పేరు ధర్మాన్ని అణుచడం అత్యంత హేయమైన చర్య అని కూడా దైవం సెలవిచ్చాడని పేర్కొన్నారు. తన చేతల ద్వారా చూపుల ద్వారా ఆలోచన ద్వారా ఎవరికైనా నష్టం కష్టం కలిగిస్తే మీరు విశ్వాసులే కాదని చెప్పడం జరిగిందన్నారు. ద్వేషించే వారిని ప్రేమించమని ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లం తెలిపారని పేర్కొన్నారు. మంచి చెడు ఒకటి కాదు చెడును అతి శ్రేష్టమైన మంచి ద్వారా తొలగించు నీ ప్రాణ శత్రువు సైతం నీ ప్రాణ స్నేహితులు అయిపోవడం మీరు గమనిస్తారని ఖురాన్ బోధిస్తుందన్నారు. అమాయకులను చంపమని ఇస్లాం ఏనాడూ ప్రోత్సాహించదని అన్నారు. ప్రతి మతం మంచిని మానవత్వాన్ని చాటి చెప్తుతుందన్నారు. ముక్కు పచ్చలారని వధువుతో పాటు అమాయకులైన వారిని పొట్టన పెట్టుకున్న దుర్మార్గులను కఠినంగా శిక్షించాలన్నారు. ఈ సందర్భంగా మృతుల కుటుంబాలకు సంతాపం వ్యక్తం చేశారు. గాయపడిన వారికి మేరుగైన వైద్యం అందించాలన్నారు. స్వార్థ రాజకీయాలకు స్వస్తి పలికి కులమతాల మధ్య శాంతి సామరస్యం కోసం కృషి చేయాలని ఉగ్రవాదానికి మతానికి ఎలాంటి సంబంధం ఉండదన్నారు. ఇలాంటి సంఘటనలను మానవతా వాదులందరు ఖండించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మస్జిద్ ఇమామ్, షబ్బీర్, రజాక్, సోను బాయ్, అజ్హర్, రఫీ, ఆలం, షమీం తదితరులు పాల్గొన్నారు.



# బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం నిత్య అవసరాల సరుకులు అందజేత

*** తాజా మాజీ జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్త**

శివంపేట ఏప్రిల్ 25 (సమయం న్యూస్) : శివంపేట్ మండలంలోని సికింద్లపూర్ గ్రామంలో నిమ్మల ఆంజనేయులు మృతి చెందడంతో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ప్రముఖ సంఘ సేవకులు తాజా మాజీ జెడ్పిటిసి పబ్బ మహేష్ గుప్త సొంత నిధుల నుండి 10000 లు, ఒక నెలకు సరిపడ నిత్య అవసర సరుకులు ఆ కుటుంబానికి అందజేశారు.అలాగే ఆ కుటుంబానికి ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇవ్వడం జరిగిందిఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్, ఏనుగు సుధాకర్ రెడ్డి, నరేష్ యాదవ్, పొట్ట ఆంజనేయులు, శ్రీను, వేంకటేష్, బుల్లెట్ రాజు, రాజిపేట నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

## గాగిల్లాపూర్ లో

# వ్యవసాయ కళాశాల స్థాపనకు స్థల పరిశీలన

కరీంనగర్ ఏప్రిల్ 25 సమయం న్యూస్ : మానకొండూర్ నియోజకవర్గం పరిధిలోని బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ గ్రామంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ కళాశాల ఏర్పాటు చేయతలపెట్టిన నేపథ్యంలో సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనూ చౌదరి, సోషల్ వెల్ఫేర్ కార్యదర్శి అలుగు వర్షిని, మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి శుక్రవారం ఆ గ్రామాన్ని సందర్శించి స్థల పరిశీలన చేశారు. కళాశాలకు కేటాయించిన స్థలం చుట్టూ తిరిగి ఎక్కడెక్కడా భవన నిర్మాణాలు చేపట్టాలో, ఎక్కడెక్కడ ఎలాంటి వసతులు కల్పించాలనే విషయమై చర్చించారు. ఈ సందర్భంగా మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అధికారులతో మాట్లాడుతూ వ్యవసాయ కళాశాలకు పాలనాపరమైన అనుమతులు లభించాయని, మే మాసంలో భూమి పూజ చేసేలా భవన నిర్మాణాల పనులు చేపట్టేందుకు వెంటనే టెండర్లు పిలిచి వెనువెంటనే ఆ ప్రక్రియను పూర్తి చేయాలని కోరారు. అంతే కాకుండా నిర్దేశిత గడువులోగా భవన నిర్మాణాలు పూర్తిచేసేలా చూడాలన్నారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన సిద్దిపేట జిల్లా కలెక్టర్, బీసీ సంక్షేమశాఖ కార్యదర్శి కి ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి కృతజ్ఞతలు తెలిపారు. బెజ్జంకి మండలం గాగిల్లాపూర్ లో వ్యవసాయ కళాశాల స్థాపనకు దాదాపు వంద ఎకరాల స్థలాన్ని ప్రభుత్వం కేటాయించింది. ఇందు కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.100 కోట్లతో కళాశాల భవనాలు, భవన సముదాయాలు నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా నిర్దేశించుకోగా, భవన నిర్మాణాలకు తొలి విడతగా రూ.47 కోట్ల రూపాయలు మంజూరు చేయనున్నది. గతంలో 202324 విద్యా సంవత్సరంలో సిద్దిపేట డిగ్రీ కాలేజీలో నాలుగేళ్ల బీఎస్సీ అగ్రికల్చర్ కోర్సును ప్రారంభించారు. ఆ తర్వాత అక్కడే అగ్రికల్చర్ డిపార్ట్ మెంట్ కింద మరో కాలేజీ మంజూరు కావడంతో, దాన్ని జగిత్యాలలోని సాంఘిక సంక్షేమ మహిళా కాలేజీకి మార్చారు. ఈ కళాశాలను కోరుట్లలోని ప్రభుత్వ భవనంలో కొనసాగించారు. అయితే అప్పటి ప్రభుత్వం వ్యవసాయ కళాశాలను మంజూరు చేసిందే తప్ప దానికి యూనివర్సిటీ గుర్తింపును



కల్పించే విషయాన్ని పూర్తిగా విస్మరించింది. దీంతో వ్యవసాయ కళాశాలలో చదువుతున్న విద్యార్థులు కళాశాలకు యూనివర్సిటీ గుర్తింపు లేక, ఏ యూనివర్సిటీ అటానమస్ కింద పరీక్షలు రాయాలో తెలియని సందిగ్ధంలో విద్యార్థులు కొట్టుమిట్టాడే వారు. ఇలాంటి తరుణంలో సాంఘిక సంక్షేమ గురుకుల వ్యవసాయ మహిళా కళాశాల విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యను గురుకులాల కార్యదర్శి అలగు వర్షిణి సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకు వెళ్లారు. దీంతో ఆయన చొరవ తీసుకొని కమిటీ వేసి వ్యవసాయ కళాశాలకు కాలేజీ గుర్తింపునకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ఉన్నతాధికారులను ఆదేశించారు ఈ స్థల పరిశీలనలో బెజ్జంకి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ పులి కృష్ణ, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఒగ్గు దామోదర్, బెజ్జంకి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముక్కిస రత్నాకర్ రెడ్డి, ఎఎంసీ వైస్ చైర్మన్ చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులుచెప్యాల శ్రీనివాస్ గౌడ్, బైరి సంతోష్,నర్సయ్య, సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తుమ్మనపల్లి శ్రీనివాస్ రావు, బండారి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో

# సమ్మర్ కోచింగ్ క్యాంప్



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25(సమయం న్యూస్): సింగరేణి వ్యాప్తంగా 11 ఏరియాలలో ప్రతీ ఏడాది నిర్వహించే సమ్మర్ క్యాంప్ లలో భాగంగా ఈ ఏడాది కూడా సింగరేణి కార్పొరేట్ ఏరియా ఆధ్వర్యంలో 202526 సంవత్సరంకు గాను 18 సంవత్సరాలలోపు సింగరేణి ఉద్యోగుల పిల్లలకు(బాలురు బాలికలకు) సమ్మర్ కోచింగ్ క్యాంప్ నిర్వహించడం జరుగుతుందని జిఎం(పర్సనల్) వెల్ఫేర్ ఐఆర్ అండ్ పిఎం కవిత నాయుడు శుక్రవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. కొత్తగూడెం పరిసర ప్రాంతాల పిల్లలకు ఈ నెల 26వ తేదీ నుండి వచ్చేనెల 20 వరకు అనుబవజ్ఞులైన శిక్షకులచే సమ్మర్ కోచింగ్ నిర్వహించబడునని ఆసక్తి కలిగిన పిల్లలు శనివారం సాయంత్రం 4.30 గంటలకు ప్రకాశం స్టేడియం నందు ప్రారంభం అయ్యే సమ్మర్ కోచింగ్ క్యాంప్ కి హాజరై తమ పేర్లను నమోదు చేసుకొని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని పేర్కొన్నారు.



# జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి పూర్ణచంద్రరావు బాధ్యతల స్వీకరణ

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారిగా వి పూర్ణచంద్రరావు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లాలోని నస్పూర్ లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టర్ చాంబర్ లో జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ను మర్యాద పూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు.

# భూ సమస్యల సత్వర పరిష్కారానికే భూభారతి చట్టం

*** రెండంచెల అప్పీలు వ్యవస్థతో రైతులకు మేలు**

*** ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డుల నిర్వహణ**

*** అందరికీ కనబడేలా భూముల వివరాలు**

*** అవగాహన సదస్సుల్లో కలెక్టర్ పమేలా సత్పతి**



కరీంనగర్ ఏప్రిల్ 25 సమయం న్యూస్ : నిర్ణీత గడువులోగా రైతుల భూ సమస్యలను పరిష్కరించేందుకే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టం తీసుకొచ్చినట్లు కలెక్టర్ పమేలా సత్పత్తి పేర్కొన్నారు. శుక్రవారం కరీంనగర్ జిల్లా జమ్మికుంట మున్సిపల్ కార్యాలయం, ఇల్లందకుంట రైతు వేదికల్లో ఏర్పాటుచేసిన భూభారతి చట్టంపై అవగాహన సదస్సుల్లో కలెక్టర్ మాట్లాడారు. ధరణి చట్టంలో నిబంధనలు సరిగా లేకపోవడంతో తమ భూ సమస్యలను పరిష్కరించుకునేందుకు రైతులు కోర్టుల చుట్టూ తిరిగే వారన్నారు. కేవలం కలెక్టర్ కే బాధ్యతలు అప్పగించడంతో పని భారం పెరిగి దరఖాస్తులు పరిష్కరించలేకపోయామని అన్నారు. ధరణి చట్టంలో ఉన్న 33 మాడ్యూల్స్ లో తమ సమస్య ఏం మాడ్యూల్ లోకి వస్తుందో తెలియక .. ఎలా ఫిర్యాదు చేయాలో తెలియక రైతులు ఇబ్బంది పడేవారని పేర్కొన్నారు. భూభారతి చట్టంలో తహసిల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కు అధికారాలు ఇవ్వడంతో రైతుల సమస్యలు సులువుగా పరిష్కారం అవుతాయని వివరించారు. కొత్త చట్టంలో మనిషికి ఆధార్ మాదిరి భూమికి భూదార్ సంఖ్య కేటాయించినట్లు తెలిపారు. దీంతో భూ ఆక్రమణలకు అడ్డుకట్ట పడుతుందన్నారు. న్యాయ నిపుణులు, రెవెన్యూ ఉన్నతాధికారులు, రైతు సంఘం నాయకులతో సమావేశం నిర్వహించి భూభారతి చట్టం రూపొందించారన్నారు. ధరణి చట్టంలో కబ్జాదారు కాలమ్ అనుభవదారు కాలమ్ పక్కన పెట్టడంతో సమస్యలు తలెత్తాయ ని.. భూభారతి చట్టంలో మాత్రం క్షేత్రస్థాయిలో సర్వే, విచారణ జరిపిన తర్వాతే భూమి రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ చేయనున్నట్లు వివరించారు. ప్రతి గ్రామంలో నాలుగు రకాల రికార్డులను నిర్వహిస్తారని.. ఏటా జరిగే భూమార్పుల రిజిస్టర్, చెరువులు, కుంటలు వంటి భూముల రిజిస్టర్, గ్రామ పహానీ, ప్రభుత్వ భూముల రిజిస్టర్ వంటి రికార్డులు నిర్వహిస్తారన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్ సమయంలో తప్పులు జరిగితే అప్పీలు చేసుకునే హక్కు రైతులకు కల్పించారని వివరించారు. రైతులెవరు ఆందోళన చెందవద్దని.. అందరి భూ సమస్యలను పరిష్కరిస్తామని కలెక్టర్ సూచించారు. గతంలో దరఖాస్తులను పరిష్కరించే అధికారం కలెక్టర్ కు మాత్రమే ఉండేదని.. ఇటీవల ప్రభుత్వం డెలిగేషన్ ఆఫ్ పవర్స్ తీసేసి పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించే అధికారం తహసిల్దార్, ఆర్డిఓ లకు అప్పగించిందన్నారు. దీంతో జిల్లాలో ఉన్న భూ సమస్యలు 11 వేల నుంచి రెండు వేలకు తగ్గాయని పేర్కొన్నారు. హుజురాబాద్ ఆర్డీఓ రమేష్ బాబు మాట్లాడుతూ.. భారతి చట్టంలో ఉన్న వివిధ సెక్షన్లను వివరించారు. ధరణి చట్టంలో తమ భూముల వివరాలను ఎవరికి కనిపించకుండా బ్లాక్ చేసే అధికారం రైతుకు ఉండేదని.. భూ భారతి చట్టంలో బ్లాక్ చేసే అధికారం ఎత్తివేశారన్నారు. దీంతో రైతుల భూముల వివరాలు అందరికీ తెలుస్తాయని వివరించారు. మోకాపై వివాదాలు ఎత్తకుండా చట్టంలో పకడ్బందీ చర్యలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సదస్సుల్లో ఇల్లందకుంట తహసీల్దార్ రాణి, అధికారులు, నాయకులు తది తరులు పాల్గొన్నారు.

# వెల్దుర్తి మండలం లో ఈదురు గాలులతో కురిసిన భారీ వర్షం

*** చేతికొచ్చిన వరి పంట నష్టంతో తీవ్ర ఆందోళనలో రైతన్నలు**

*** ఆరుగాల కష్టం నీటి పాలు కావడంతో బిక్కుబిక్కుమంటూ దిక్కు తోచని స్థితిలో రైతులు**



వెల్దుర్తి ఏప్రిల్ 25, సమయం న్యూస్: వెల్దుర్తి మండలం లో శుక్రవారం సాయంత్రం కురిసిన ఈదురుగాలతో కూడిన భారీ వర్షానికి మండలంలోని అన్ని గ్రామాలలో భారీగా నష్టపోయిన రైతులు. వెల్దుర్తి మండల పరిధిలోని పలు గ్రామాలతో పాటు మండల కేంద్రములో ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడడంతో ఎండబెట్టిన వరి ధాన్యం వరి కోతకు వచ్చిన వరి పంట కు భారీ నష్టం వాటిల్లింది అని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ఈదురు గాలులతో కూడిన భారీ వర్షం పడడంతో రైతులకు కన్నీరే మిగిలిందని కొంతమంది రైతులు ఆవేదన వ్యక్తం చేశారు . వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్దకు. ఎండబెట్టి తీసుకొచ్చిన పంట తడిసిపోవడంతో రైతులు తీవ్ర ఆందోళన చెందుతున్నారు. ఆరుగాలం చేసిన కష్టమంతా తడిసి రోడ్డుపైన పారుతుంటే దిక్కుతోచని స్థితిలో రైతులు, తడిసిన ధాన్యాన్ని సైతం ప్రభుత్వం కొనుగోలు చేయాలని రైతులు ప్రభుత్వాన్ని కోరుకుంటున్నారు.

# మినీ జాబ్ మేళాలో నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశాలు

*** జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: జిల్లా ఉపాధి శిక్షణ శాఖ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని మిమ్స్ డిగ్రీ కళాశాలలో శుక్రవారం నిర్వహించిన మినీ జాబ్ మేళా ద్వారా నిరుద్యోగ యువతకు ఉద్యోగవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఉపాధి కల్పన అధికారి రవి కృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబ్ మేళాలో 80 ఉద్యోగాల కోసం ఇంటర్వ్యూలు నిర్వహించగా, 87 మంది హాజరయ్యారని, 25 మంది అభ్యర్థులు శ్రీవిజయ బయో ఫెర్టిలైజర్స్ ప్రైవేట్ లిమిటెన్ కంపెనీ పోస్టులకు ప్రాథమికంగా ఎంపిక కాగా, 18 మంది అభ్యర్థులు నియామకం అయ్యారని తెలిపారు. ఈ మినీ జాబ్ మేళా కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ ఉపేందర్, వైస్ ప్రిన్సిపల్ శ్రీధర్ రావు, శ్రీరామ్ లైఫ్ ఇన్సూరెన్స్ ప్రైలి, శ్రీవిజయ బయో ఫెర్టిలైజ్స్ ప్రైలి, మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ సంస్థల ప్రతినిధులు రాజు, వీరస్వామి, బాలకృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం

* **జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల జిల్లా ప్రతినిధి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: విద్యార్థుల కొరకు వేసవి విజ్ఞాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని జిల్లా సైన్స్ కేంద్రంలో ఏర్పాటు చేసిన సైన్స్ వేసవి శిబిరం 2025ను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్ యాదయ్య, జిల్లా సైన్స్ అధికారి మధుబాబు లతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, నిత్య జీవితంలో సైన్స్ ఎంతగా ఉపయోగపడుతుందో విద్యార్థులు నిశితంగా గమనించాలని, వాటి వెనుక ఉన్న సూత్రాలను అర్థం చేసుకోవాలని తెలిపారు. చాలా మంది సైన్స్ సూత్రాలను తెలియకుండా వినియోగిస్తున్నారని, సైన్స్ లోని సూత్రాలను తెలుసుకునేందుకు వేసవి శిబిరం ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. పాఠ్య పుస్తకాలలో పాఠ్యాంశాల వారిగా నేర్చుకుంటారని, కానీ ఇక్కడ ఆలోచనలోకి వచ్చే ప్రతి సమస్యను పరిష్కారం తెలుస్తుందని, ప్రతి విద్యార్థి ఆలోచన శక్తిని పెంపొందించు కునేలా ఈ శిబిరం విద్యార్థులు విని యోగించుకోవాలని తెలిపారు. వేసవి ఉష్ణోగ్రత పెరుగు తున్న దృష్ట్యా శిబిరానికి వచ్చే విద్యార్థులు జాగ్రత్తలు పాటించాలని తెలి పారు. ఇప్పటి వరకు 186 మంది విద్యార్థులు రిజిస్ట్రేషన్ చేసుకున్నారని, వారిలో 120 మందికి అవకాశం కల్పించడం జరిగిందని, విద్యార్థులను ఆలోచింపజేసేలా ప్రయోగాలతో విషయ పరిజ్ఞానాన్ని అందించడం జరు గుతుందని తెలి పారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్టోరల్ అధికారులు చౌదరి శ్రీని వాస్, సత్యనారాయణమూర్తి, జిల్లా సంబంధిత అధికారులు తదితరులు న్నారు.

# రాష్ట్రస్థాయి మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయండి



మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: పట్టణంలోని సింగరేణి ఉన్నత పాఠశాల మైదానంలో ఏప్రిల్ 28, 29, 30న మూడు రోజుల పాటు నిర్వహించనున్న రాష్ట్రస్థాయి 54వ సీనియర్ మహిళల హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతం చేయాలని హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి కనపర్తి రమేష్ కోరారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, సింగరేణి సౌజన్యంతో నిర్వహించనున్న రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ ఛాంపియన్షిప్ పోటీలకు రాష్ట్రంలోని ఉమ్మడి పది జిల్లాల నుండి 20 మంది క్రీడాకారుల చొప్పున, 200 మంది క్రీడాకారులు ఈ పోటీలో పాల్గొనడం జరుగుతుందని, అదనంగా 50 మంది క్రీడా శిక్షకులు, సిబ్బంది సైతం పాల్గొంటారని తెలిపారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా నుండి 20 మంది సీనియర్ మహిళ క్రీడాకారులను ఎంపిక చేసి, వారికి ప్రత్యక్ష శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఈ ఛాంపియన్షిప్ పోటీలకు అవసరమైన ఏర్పాట్లు సింగరేణి యాజమాన్యం చేస్తుందని, దీనికి గాను సింగరేణి యాజమాన్యానికి, ఏరియా జిఎం జి దేవేందర్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసోసియేషన్ అధ్యక్షుడు గోనే శ్యాంసుందర్ రావు, అసోసియేషన్ చైర్మన్, సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు ల ఆధ్వర్యంలో ఛాంపియన్షిప్ పోటీలను విజయవంతంగా నిర్వహించడం కొరకు అన్ని ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. రాష్ట్రస్థాయిలో నిర్వహిస్తున్న ఈ పోటీల్లో గెలుపొందిన విజేతలు గుజరాత్ రాష్ట్రంలో నిర్వహించే జాతీయస్థాయి పోటీలకు రాష్ట్రం తరపున ప్రాతినిధ్యం వహిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో హ్యాండ్ బాల్ అసోసియేషన్ కోశాధికారి అల్లువెల్లి రమేష్ రెడ్డి, కోచ్ సునార్కర్ అరవింద్, ఆర్గనైజింగ్ కమిటీ అధ్యక్షుడు కాంపల్లి సమ్మయ్య, సభ్యులు కర్ర మహేందర్ రెడ్డి, రాజేశ్వర్, రాజమొగిలి లు పాల్గొన్నారు.

# డీజే లతో ఛిద్రమవుతున్న బ్యాండ్ కార్మికుల బతుకులు




మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: నేటి కాలంలో పెరుగుతున్న సాంకేతికతతో శుభకార్యాలకు, ఫంక్షన్ లకు, సభలకు, సమావేశాలకు డప్పులు, మంగళ వాయిద్యాలు, బ్యాండ్ బృందాల అవసరం లేకుండా ఈవెంట్ ఆర్గనైజర్లు అతిశక్తివంతమైన డీజే లు ఉపయోగిస్తున్నారని, ఈ డీజే లతో బ్యాండ్ కార్మికుల బతుకులు ఛిద్రమవుతున్నాయని మ్యూజికల్ బ్యాండ్ అసోసియేషన్ పట్టణ నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. శుక్రవారం పట్టణంలోని ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ, శుభకార్యాలకు, ప్రజలు ఫంక్షన్లకు ఈవెంట్ ఆర్గనైజర్లను ఆశ్రయించడంతో వారు తమ కస్టమర్లను ఆకర్షించడానికి శక్తివంతమైన టు పిన్, ఫోర్ పిన్ డీజేలను వాడుతూ, శబ్ద కాలుష్యానికి పాల్పడుతున్నారని ఆరోపించారు. డీజే లో వచ్చే మ్యూజిక్ మోజులో పడి, నృత్యాలు చేస్తూ, యువకులు ఎందరో గుండపోటుతో మరణించారని తెలిపారు. ఈ డీజేల వినియోగంతో బ్యాండ్ కార్మికుల కుటుంబాలు రోడ్డున పడ్డాయని, ఉపాధి లేకపోవడంతో తీసుకొచ్చిన అప్పులను తీర్చలేక, కుటుంబాన్ని పోషించలేక, మానసికంగా కృంగిపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని బ్యాండ్ కార్మికులందరూ అసోసియేషన్ గా ఏర్పడి తమ హక్కులు సాధించుకోవడానికి పోరాటం చేస్తున్నామని తెలిపారు. డీజేలను ప్రభుత్వ అధికారులు నిషేధించాలని, అనుమతులు ఇవ్వరాదని, ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఉపాధ్యక్షుడు తాజుద్దీన్ బాబా, కోశాధికారి ఎండి సలీం, ఉప కోశాధికారి ఎండి అక్తర్ పాషా, సహాయ కార్యదర్శి వినోద్, సభ్యులు సాయికృష్ణ, చోటా మియా, పడిగల అఖిల్, ఎండి సుకూర్, ఎండి అఫ్జల్, శశిధర్, దుర్గం శ్రీనివాస్ లు పాల్గొన్నారు.



# ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి

* **ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి షబ్బరుద్దీన్**

మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: కాశ్మీర్ లోని పహల్గంలో మంగళవారం మారు పోలీస్ వేశంలో వచ్చి, విచక్షణ రహితంగా పర్యాటకులపై బుల్లెట్లతో దాడులు చేసిన పాకిస్తాన్ ప్రేరేపిత లష్కరే తోయిబా ఉగ్రవాదులను గుర్తించి, వారిని కఠినంగా శిక్షించాలని ఎంఐఎం పట్టణ అధ్యక్షుడు ఎండి షబ్బరుద్దీన్, ఇమాం అజాం ఆలీ, మసీదు కమిటీ అధ్యక్షుడు గులాం మొహిద్దీన్ లు డిమాండ్ చేశారు. ఏఐఎంఐఎం అధ్యక్షుడు అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు శుక్రవారం పట్టణంలోని అస్రా మజీద్ లో ఎంఐఎం, మజీద్ కమిటీ ఆధ్వర్యంలో ఉగ్రదాడికి నిరసనగా నల్ల బ్యాడ్జీలు ధరించి, నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఉగ్రదాడిలో మరణించిన వారికి కోటి రూపాయలు, గాయపడిన వారికి 25 లక్ష రూపాయలు నష్టపరిహారం చెల్లించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఉగ్రదాడికి కారణమైన పాక్ ప్రభుత్వాన్ని ప్రపంచవ్యాప్తంగా ఒంటరిని చేయాలని, వాణిజ్య, వ్యాపార, పర్యాటక రంగాలపై ఆంక్షలు విధించాలన్నారు. ప్రశాంతంగా ఉన్న కాశ్మీర్ లో అలజడి సృష్టించడమే ఉగ్రవాదుల ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు. ఉగ్రవాదాన్ని కట్టడి చేయ డంలో కేంద్ర ప్రభుత్వం పూర్తిగా విఫలం చెందిందని, దేశ వ్యాప్తంగా పౌరులందరూ ఈ ఘటనను ముక్త కంఠంతో ఖండించాలని పిలుపునిచ్చారు.

# పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలి

* **సింగరేణిలో నూతన గనులు ప్రారంభించాలి**
* **రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (ఏ) పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్**
* **పహల్గాం మృతులకు ఘన నివాళులు**



మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించాలని, అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో భూగర్భ గనులు ప్రారంభించాలని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా (అథేవాలే) రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవికుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం పట్టణ ప్రెస్ క్లబ్ లో నిర్వహించిన విలేకరుల సమావేశానికి ఆయన రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు సరిగొమ్ముల స్నేహలత, రాష్ట్ర ఉపాధ్యక్షుడు తుంగపిండి రమేష్ లతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా ముందుగా పహల్గాం ఉగ్రదాడిలో ఊచకోతకు బలైన 26 మంది మృతులకు సంతాపం వ్యక్తం చేస్తూ, శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం రవి కుమార్ మాట్లాడుతూ, గత బిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటైతే పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు జరిపిస్తామని హామీలు ఇచ్చి, అధికారం వచ్చిన తర్వాత ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిందని విమర్శించారు. పట్టణంలో ఏజెన్సీ యాక్ట్ అమల్లో ఉండటంతో స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో పట్టణ అభివృద్ధి కుంటుపడిందని, సత్వరమే ఎన్నికల నిర్వహించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా సింగరేణి ప్రాంతంలో ఓపెన్ కాస్ట్ గనులు కాకుండా అన్ని భూగర్భ గనులను తీసుకువస్తామని ఊకదంపు హామీలు ఇచ్చి, వాటిని అమలు చేయకపోవడంతో బిఆర్ఎస్ పార్టీ గత ఎన్నికల్లో ఓటమిపాలైందని గుర్తు చేశారు. ప్రస్తుతం ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఆరు గ్యారంటీలను మేనిఫెస్టోలో పెట్టి, అందులో ఒక్క గ్యారంటీని నెరవేర్చక పోయిందని ఆరోపించారు. పట్టణ మున్సిపాలిటీకి ఎన్నికలు నిర్వహించేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేయాలని, అదేవిధంగా ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు. సింగరేణిలో ఓపెన్ కాస్ట్ గనులను తగ్గించి, భూగర్భ గనులను ప్రారంభించాలని, దాంతో నిరుద్యోగం తగ్గి, ఉద్యోగ అవకాశాలు మెరుగుపడతాయన్నారు. ప్రజా సమస్యలపై ఆర్పిఐ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని, పార్టీకి ప్రజల సహకారం అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు రేణికుంట్ల శ్యాంసుందర్, మహిళా రాష్ట్ర నాయకురాలు జక్కా ఎస్తేర్, జిల్లా అధ్యక్షుడు గుడికందుల తిరుపతి, జిల్లా మైనార్టీ అధ్యక్షుడు రహమత్ ఖాన్, జిల్లా ఇంచార్జ్ పులిపాక శ్రీనివాస్, ఉపాధ్యక్షులు ధరంపురి శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి గరిగే వెంకటేశ్వర్లు, కార్యదర్శి లక్కాకుల శ్రీనివాస్, సీనియర్ నాయకులు కన్నూరి కృష్ణ, మామిడిపల్లి ప్రకాష్, భారత తిరుపతి, తాజుద్దీన్, శంకర్, శ్రావణ్ లు పాల్గొన్నారు.




# బోధన్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని డీసిహెచ్ఎస్ డా. శ్రీనివాస్ ప్రసాద్ ఆకస్మిక తనిఖీ

బోధన్ పట్టణం, ఏప్రిల్ 25, సమయం న్యూస్ : బోధన్ పట్టణంలోని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిని శుక్రవారం రోజున డిస్టిక్ కోఆర్డినేటర్ ఆఫ్ హాస్పిటల్ సర్వీసెస్ (డిసిహెచ్ఎస్) డా. శ్రీనివాస్ ప్రసాద్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది సమయానికి హాజరై ఉండాలని ఆయన స్పష్టం చేశారు. ప్రస్తుతం ఎండా తీవ్రత అధికంగా ఉన్నందున, ప్రజలకు అవసరమైన మెడిసిన్లు, ఇంజక్షన్లు, ఓ ఆర్ ఎస్ పాకెట్లు అందుబాటులో ఉంచాలని అధికారులకు ఆదేశించారు. అత్యవసర వైద్యం కోసం ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని సూచించారు. ఈ తనిఖీ




సందర్భంగా ఆయనతో పాటు బోధన్ ఆసుపత్రి సూపరింటెండెంట్ డా.రాహుల్, ఆర్ఎంఓ డా.రహీమ్, ఇతర వైద్యులు, సిబ్బంది పాల్గొన్నారు. ఆసుపత్రి పరిసరాలను పరిశీలించి, పరిశుభ్రతను మెరుగుపర్చాలన్న సూచనలు కూడా చేశారు.

# పహల్గాం ఉగ్రదాడులపై నిరసన - అంబేద్కర్ చౌరస్తాలో బిఆర్ఎస్ శ్రేణుల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ

**బోధన్ పట్టణం, ఏప్రిల్ 25, సమయం న్యూస్ :** కశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడికి నిరసనగా, ఉగ్రదాడిలో అమరులైన పర్యాటక ప్రజలకు శాంతి చేకూరాలనే సంకల్పంతో బిఆర్ఎస్ పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి వారికి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా పట్టణ బిఆర్ఎస్ అధ్యక్షుడు రవీందర్ యాదవ్ మాట్లాడుతూ, "పాకిస్తాన్ నుంచి జరిగే ఉగ్రదాడులకు గట్టి బుద్ధి చెప్పాల్సిన అవసరం ఉంది. కేంద్ర ప్రభుత్వం దెబ్బకి దెబ్బతో ప్రతిస్పందించి, ఉగ్రవాద మూకలను తుద ముట్టించాలని" అన్నారు. ఎందుకోసం కేంద్ర ప్రభుత్వానికి భారత ప్రభుత్వానికి బిఆర్ఎస్ పార్టీ తరపున పూర్తి మద్దతు తెలుపుతున్నామని అన్నారు. పాకిస్తాన్ ఎప్పటికప్పుడు భారత్ పై ఉగ్రదాడి నిర్వహించడం చాలా దారుణమని, దీనిని తీవ్రంగా ప్రతి భారతీయుడు ఖండించాలని, పాకిస్తాన్లో



ఉగ్రవాదాన్ని పెంపొందిస్తున్న వారిని ఉగ్ర మూకల్ని సమూలంగా కుకటివేలతో పెకిలించే విధంగా భారత ప్రభుత్వం చర్య చూపాలని, భారతదేశంలోని ప్రతి పౌరుడు ఇందు కొరకు తమ మద్దతు తెలపాలని, ఈ ఉగ్రవాద దాడులకు పాల్పడుతున్న దేశాలకు వ్యతిరేకంగా ప్రపంచ దేశాలన్నీ భారత్ కు మద్దతుగా నిలవాలని, ఉగ్రవాద నిర్మూలనకు తోడ్పడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖులు తోకల గంగారెడ్డి, అశోక్ రెడ్డి, నక్క లింగారెడ్డి, రజాక్, అశ్వక్, పేరక రామకృష్ణ, రవిశంకర్ గౌడ్, శంకర్ గౌడ్, ఎన్ఆర్ఐ అహమ్మద్, విద్యాసాగర్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

# బోధన్‌లో శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవం ఘనంగా ప్రారంభం



బోధన్ పట్టణం, ఏప్రిల్ 25, సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలో కురుమల ఆరాధ్య దైవం శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం ప్రతి సంవత్సరం వలే ఈ సంవత్సరం కూడా బోధన్ కురుమ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రోజున ఘనంగా ప్రారంభించారు. ఈసందర్భంగాకురుమ సంఘ పట్టణ అధ్యక్షుడు గోరెంచే వీరయ్య, ప్రధాన కార్యదర్శి కడికొల్ల శంకర్ మాట్లాడుతూ శ్రీ బీరప్ప కామరతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమాలు ఏప్రిల్ 25 శుక్రవారం నుండి ప్రారంభమయ్యాయని కళ్యాణ మహోత్సవం ఈసారి అత్యంత వైభవోద్వేకంగా ఏప్రిల్ 28 సోమవారం రోజున నిర్వహించబడుతుందని అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామాబాద్ జిల్లా కురుమ సంఘం అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, నిజామాబాద్ అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ (నూడా) చైర్మన్ శ్రీ కేశ వేణు, ఉమ్మడి జిల్లాల సహకార సంఘం అధ్యక్షులు మరికంటి భూమన్న హాజరు కానున్నారు. కావున కళ్యాణోత్సవానికి నిజామాబాద్ జిల్లా కురుమ సంఘం కమిటీ, కార్యవర్గ సభ్యులు, జిల్లాకు చెందిన ప్రముఖులు, కుల సంఘ నాయకులు, బోధన్ నియోజకవర్గ కురుమ బాంధవులు భారీగా హాజరై వేడుకను విజయవంతం చేయాలని అన్నారు. ఈ మహోత్సవం ద్వారా కురుమల సమైక్యత, సంస్కృతి, ఆధ్యాత్మికతకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోంది. శ్రీ బీరప్ప స్వామి కళ్యాణ మహోత్సవం 2025 కార్యక్రమానికి ప్రజలందరూ హాజరై భక్తి శ్రద్ధలతో పాల్గొనాలని బోధన్ కురుమ సంఘం తరఫున కోరారు. ఈ సందర్భంగా బోధన్ కురుమ సంఘ కమిటీ సభ్యులు, ప్రముఖులు పాల్గొన్నారు



## నూతన యంత్రాలతో అధికోత్పత్తి సాధించాలి

*** ఏరియా జిఎం ఏ మనోహర్**

మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: నూతన యంత్రాలతో రక్షణతో కూడిన అధికోత్పత్తిని సాధించాలని సింగరేణి ఏరియా జిఎం జి దేవేందర్ సూచించారు. ఏరియాలోని కేకే ఓసిపి గనిలో నూతనంగా 40 టన్నుల క్రేన్ యంత్రాన్ని శుక్రవారం ఏరియా జిఎం జి దేవేందర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కేకే ఓసీపీ ప్రాజెక్టు పనులు ఈ క్రేన్ ప్రారంభంతో వేగంగా, సమర్థవంతంగా సాగే అవకాశం ఉందన్నారు. క్రేన్ కి సుమారు 1,73,40,824 రూపాయలు హెచ్చించి, అందుబాటులో తీసుకురావడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓసిపి ప్రాజెక్ట్ అధికారి మల్లయ్య, ప్రాజెక్ట్ ఇంజనీర్ ఎన్ వంశీధర్, ఇంచార్జ్ మేనేజర్ శ్రీధర్ గౌడ్, గుర్తింపు కార్మిక సంఘం ఏఐటియుసి ఓసిపి పిట్ కార్యదర్శి మర్రి కుమారస్వామి, సిఎంఓఏఐ ఏరియా అధ్యక్షుడు రమేష్, ఏఐటీయూసీ ఇంచార్జ్ ఆంజనేయులు, ఇతర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## ఆరవ రోజుకు చేరిన శివనామసప్త,

# ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక భావంతో మెదలాలి..



బోధన్, ఏప్రిల్ 25 సమయం న్యూస్ : నిజామాబాద్ జిల్లా బోధన్ పట్టణంలోని శ్రీ ఏక చక్రవేశ్వర శివాలయం వేదికగా వీరశైవ జంగమ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో కొనసాగుతున్న 20వ అఖండ శివనామసప్త శుక్రవారం ఆరవ రోజుకు చేరుకుంది. ఈ మహోత్సవంలో వీరశైవ సమాజ భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ముఖ్యఅతిథిగా శ్రీ 108 షఠస్థల బ్రహ్మ సిద్ధ దయాల్ శివాచార్య మహారాజ్, బేట్ మోగ్రా స్వామీజీ హాజరయ్యారు. ప్రతినిత్యం ఉదయం నుంచే పరమ హస్య పారాయణ గ్రంథ పఠనం, భజనలు, సంకీర్తనలు నిర్వహించబడుతున్నాయి. పలువురు దంపతులు స్వామీజీ కి పాదపూజ చేసి ఆయన దివ్య ఆశీర్వాదాన్ని పొందారు. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ: “వీరశైవులు శివుని అంశం నుండి ఉద్భవించారని, వీరశైవ సంప్రదాయం అనేది పంచ పీఠాల ఆధారంగా విస్తరించిందని” అన్నారు. వీరశైవులకూ ప్రత్యేకమైన గోత్రాలు, వస్త్రధారణ విధానం ఆచారాలు ఉంటాయని తెలియజేశారు. ప్రతి వీరశైవుడు శివ భక్తితో, పంచాక్షరి నామస్మరణతో, భస్మ ధారణతో ఇష్టలింగాన్ని ధరించి, ఆచార వ్యవహారాలను పాటిస్తూ, ఆధ్యాత్మికతను పెంపొందింప చేసుకోవాలని తెలియజేశారు. అనంతరం కమిటీ ఆధ్వర్యంలో మహాన్నప్రసాద వితరణ జరగడం విశేషం. కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు శివనామసప్తహ కమిటీ సభ్యులు, వీరశైవ జంగమ లింగాయత్ సమాజం సభ్యులు ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. ఇట్టి కార్యక్రమంలో వీరశైవ జంగమ లింగాయత్ సమాజ ప్రముఖులు, భక్తులు పాల్గొన్నారు.

## క్రీడా శిక్షకుల కొరకు దరఖాస్తులు ఆహ్వానం



మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్: సింగరేణి ఏరియా వర్క్స్ పీపుల్స్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ అసోసియేషన్ (డబ్ల్యూపీఎస్ అండ్ జీఏ) ఆధ్వర్యంలో 202526సంవత్సరంలో నిర్వహించు వేసవి క్రీడా శిబిరంలో పలు క్రీడలో అభ్యాసకులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులైన శిక్షకుల నుండి దరఖాస్తులు కోరడం జరుగుతుందని ఏరియా పర్సనల్ మేనేజర్ ఎస్ శ్యాంసుందర్ శుక్రవారం ప్రకటనలో తెలిపారు. సింగరేణి ఉద్యోగుల పిల్లలకు వేసవి శిక్షణ కొరకు అథ్లెటిక్స్, బాస్కెట్ బాల్, వాలీబాల్, ఫుట్ బాల్ తదితర క్రీడాంశాలలో శిక్షణ ఇచ్చేందుకు అర్హత కలిగిన శిక్షకుల నుండి దరఖాస్తులు ఆహ్వానించడం జరుగుతుందని తెలిపారు. మందమర్రి, సోమగూడెం, బెల్లంపల్లి, రామకృష్ణాపూర్ పట్టణాలకు చెందిన శిక్షకులు ఏప్రిల్ 28 లోపు పట్టణంలోని ఏరియా జిఎం కార్యాలయంలోని పర్సనల్ విభాగంలో దరఖాస్తు చేసుకోవలసిందిగా సూచించారు. ఆయా క్రీడల్లో అనుభవం కలిగిన పిఈటి లు, జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయిలో ప్రాతినిధ్యం వహించిన క్రీడాకారులకు శిక్షణ ఇచ్చేందుకు అర్హులని తెలిపారు. వీరికి 25 రోజుల శిక్షణకు గౌరవ వేతనం సైతం అందిస్తామన్నారు.

# నిమ్మక జయక్రిష్ణ గారి ఆధ్వర్యంలో జనసేన కన్నీటి నివాళి







సమయం న్యూస్, పాలకొండ, ఏప్రిల్ 25 : పాలకొండ పట్టణం: పహల్గాం ఉగ్రదాడిలో ప్రాణాలు కోల్పోయిన వారికి సానుభూతిగా పాలకొండ జనసేన ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ గారి ఆధ్వర్యంలో జనసేన కన్నీటి నివాళి పేరుతో మానవహారం నిర్వహించారు. ఉగ్రవాదుల దాడిని ముక్తకంఠంతో అంతా ఖండించాలని రాష్ట్ర జనసేన పార్టీ పిలుపునిచ్చిన తరుణంలో కూటమి నాయకులు పెద్ద ఎత్తున ఈ మానవహారంలో పాల్గొన్నారు. కశ్మీర్ లో ప్రశాంతతకు భంగం కలిగించేందుకే ఉగ్ర కుట్ర అని పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయక్రిష్ణ గారు పేర్కొన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు మూడు రోజులుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో జనసేన ఆధ్వర్యంలో నిరసనకార్యక్రమాలు నిర్వహిస్తున్న తరుణంలో స్థానిక కోటదుర్గమ్మ ఆలయంవద్ద పాలకొండ ఎమ్మెల్యే జయక్రిష్ణ గారి ఆధ్వర్యంలో భారీ మానవహారం చేపట్టారు. ప్రశాంత కాశ్మీర్ లోని పహల్గాం ప్రాంతంలో ఉగ్రదాడి అత్యంత హేయమైన చర్య అని పిరికివారే ఈ విధంగా దాడులు చేస్తారని ఎమ్మెల్యే జయక్రిష్ణ గారు అన్నారు. గౌరవ ప్రధాని నరేంద్రమోడీ తన వ్యూహాలకు పదునుపెట్టడంతో ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ వెన్నులో వణుకు పుడుతుందని, ఖచ్చితంగా భారత పౌరుల ఆకాంక్ష మేరకు ఉగ్రవాదులకు కేంద్రం గుణపాఠం నేర్పటం తథ్యమని ఎమ్మెల్యే జయక్రిష్ణ గారు పేర్కొన్నారు. ఈ మానవహారంలో ఎమ్మెల్యే జయక్రిష్ణ గారితో పాటు కూటమి నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని మృతులకు సంతాపం తెలిపారు.



## పిడుగుపాటు తో రెండు గేదెలు మరణం

తొగుట. ఏప్రిల్ 25 (సమయం న్యూస్): తొగుట మండలం మండలంలోని వరదరాజు పల్లి గ్రామంలో రేపాక పరశురాములు తండ్రి రేపాక మల్లయ్య ముదిరాజు వ్యవసాయం బావి దగ్గర ఉన్న గేదెల షేడ్ పై సాయంత్రం 7: 30 కి ఈదురు గాలులతో కూడిన వర్షం మెరుపులతో ఒక్కసారిగా పిడుగు పడి రెండు గేదెలు మరణించాయి .దాదాపు 2.5 లక్షలు విలువచేసే గేదలు పిడుగుపాటుకు మరణించడం తో రైతు కుటుంబం రోదిస్తూ ప్రభుత్వం నుండి ఏదైనా సాయం అందించాలని కోరుతున్నారు.

# మతసామరస్యానికి, సౌభ్రాతృత్వానికి ప్రతీక భారత్..

*** భారత్ లో అలజడి సృష్టించే వారిపై కఠినంగా శిక్షించాలి : బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్**




కుత్బుల్లాపూర్. ఏప్రిల్ 26 సమయం న్యూస్ : పహల్గం ఉగ్రదాడిని ఖండిస్తూ ఈ రోజు చింతల్ మెయిన్ రోడ్డులో బిఆర్ఎస్ విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన శాంతి ర్యాలీలో బిఆర్ఎస్ పార్టీ విప్ ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ గారు పాల్గొని పహల్గం ఉగ్రదాడి మృతులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.... ప్రతి నిత్యం శాంతి జపాన్ని పఠించే భారత్ ను ఇలాంటి కవ్వింపు చర్యలతో అధైర్య పరచలేరని, ఇలాంటి విద్వేషాలను రెచ్చగొట్టే వారి పట్ల ప్రభుత్వాలు కఠినంగా వ్యవహరించాలి. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వీ కుత్బుల్లాపూర్ అధ్యక్షులు అఖిల్, ఉపాధ్యక్షులు ప్రవీణ్ నాయక్, దినేష్, వినయ్ నాయక్, గుబ్బల తేజ, విశేష్ నాయుడు, హనీఫ్, అనిల్, కృష్ణ, నవీన్, రతన్ సింగ్, రవి కిరణ్, దిలీప్ గౌడ్, రాజేష్, మోసిన్, చందు, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలి




**మందమర్రి, ఏప్రిల్ 25 సమయం న్యూస్:** జమ్ము కశ్మీర్‌లోని అనంత్‌నాగ్ జిల్లా పహల్గాంలో దాడికి పాల్పడిన ఉగ్రవాదులను కఠినంగా శిక్షించాలని పట్టణ క్రీడాకారులు డిమాండ్ చేశారు. ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ శుక్రవారం మార్కెట్ ప్రాంతం నుండి అంబేద్కర్ విగ్రహం వరకు కర్రసాము, కరాటే క్రీడాకారులు ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, నిరసన వ్యక్తం చేసి, మృతులకు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కరాటే మాస్టర్ రంగు శ్రీనివాస్ మాట్లాడుతూ, పర్యాటకులపై జరిగిన కాల్పుల ఘటనలో 30 మంది మరణించగా, మిగతావారు గాయపడ్డారని ఆవేదన వ్యక్తంచేశారు. మరల ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా తగు చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ కోశాధికారి కనపర్తి రమేష్, ఉమ్మడి అదిలాబాద్ జిల్లా ఆల్ స్టైల్ మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి రంగు శ్రీనివాస్, అడ్వైజర్ హరికృష్ణ, సీనియర్ మాస్టర్లు రాజేష్, రమేష్ రాజా, రవి, కృష్ణ, కుమార్, శృతి, హర్ష, రాజేశం, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భూ భారతి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను వేగిరం చేయాలి

*** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్**

నారాయణ పేట ఏప్రిల్25(సమయం న్యూస్) : రైతుల నుంచి భూ సమస్యలపై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. భూభారతి చట్టం అమలుకు పైలెట్ ప్రాజెక్టు కింద ఎంపికైన మద్దూరు మండలంలోని అన్ని గ్రామాలలో భూ భారతి రెవెన్యూ అవగాహన సదస్సులను ఏర్పాటు చేసి దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియను పూర్తి చేయాలన్నారు. శుక్రవారం జిల్లా కలెక్టర్ మద్దూరు మండలంలోని దమ్ ఘన్ పూర్, నాగిరెడ్డి పల్లి గ్రామాల్లో నిర్వహించిన రెవెన్యూ సదస్సులను జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్ తో కలిసి సందర్శించారు. దమ్ ఘన్ పూర్ సదస్సులో 42 మందికి గతంలో ఇళ్ల పట్టాలు ఇచ్చినా నేటికి స్థలాలను మాత్రం కేటాయించలేదని బాధితులు సదస్సులో కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. స్పందించిన కలెక్టర్ బాధితులను నుంచి దరఖాస్తులు తీసుకుని, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని తహసిల్దార్ మహేష్ గౌడ్ కు సూచించారు. గ్రామాలలో ఎక్కువగా రైతులు ఎలాంటి భూ సమస్యలపై దరఖాస్తులు ఇస్తున్నారని అక్కడి రెవెన్యూ అధికారులను అడిగి తెలుసుకున్నారు. రైతుల చిన్న చిన్న సమస్యలను అధికారులు మోకా లోనే పరిష్కరించాలన్నారు. అనంతరం కలెక్టర్ మద్దూరు తహసిల్దార్ కార్యాలయానికి చేరుకుని భూ భారతి పైలెట్ ప్రాజెక్టులో భాగంగా ఇంతవరకు మండలంలో నిర్వహించిన రెవిన్యూ సదస్సులలో గ్రామాల వారీగా రైతులు ఇచ్చిన దరఖాస్తులు, వాటి పరిష్కారానికి అధికారులు తీసుకోవాల్సిన చర్యల పై గంట పాటు అదనపు కలెక్టర్ బేన్ షాలోమ్, ఆర్డీఓ రామచంద్ర నాయక్, పైలెట్ ప్రాజెక్టు ప్రత్యేక అధికారి యాదగిరి, రెవెన్యూ అధికారుల బృందం తో సుదీర్ఘంగా చర్చించి తగిన సలహాలు సూచనలు ఇచ్చారు.

epaper.samayamdaily.net APTEL/2006/18267
సమయం
మన గొంతుకే.. మన పత్రిక తెలుగు దినపత్రిక



# ఇక భారత్ - పాక్ ఒకే గ్రూప్‌లో తలపడవా?



ప్రపంచ క్రికెట్‌లో భారత్ పాకిస్థాన్ జట్ల మధ్య మ్యాచ్ కోసం అభిమానులు ఆసక్తిగా ఎదురుచూస్తుంటారు. ఇప్పటికే ఇరుదేశాల మధ్య ద్వైపాక్షిక సిరీస్‌లు జరగడం లేదు. ఇక భవిష్యత్తులోనూ నిర్వహించే ప్రసక్తే లేదని ఇప్పటికే బీసీసీఐ ఉపాధ్యక్షుడు రాజీవ్ శుక్లా స్పష్టంచేసిన సంగతి తెలిసిందే. కేవలం ఐసీసీ ఈవెంట్లలోనే తలపడుతున్నాయి. గ్రూప్ స్టేజ్‌లో భారత్ పాక్ జట్లను ఉంచితే టోర్నీకి ఆకర్షణగా ఉంటుందనే ఉద్దేశంతో ఐసీసీ నిర్ణయం తీసుకొనేది. అయితే, ఇప్పుడు పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం పాకిస్థాన్‌తో గ్రూప్ స్టేజ్‌లో అస్సలు ఆడకూడదని టీమ్ఇండియా భావిస్తోందనే వార్తలు వచ్చాయి. ఈమేరకు ఐసీసీకి లేఖ రాసినట్లు కూడా తెలుస్తోంది. భవిష్యత్తులో (ప్రపంచ కప్, ఛాంపియన్స్ ట్రోఫీ) ఎప్పుడూ భారత్ పాక్ జట్లను ఒకే గ్రూప్‌లో ఉంచొద్దని అందులో పేర్కొన్నట్లు సమాచారం. అయితే దీనిపై బీసీసీఐ వర్గాలు స్పష్టత ఇవ్వడం లేదు. క్రిక్‌బజ్ రిపోర్ట్ ప్రకారం టాప్ బీసీసీఐ అధికారులు ఆ దిశగా ఆలోచన చేసినట్లు కథనాలు వెలువడుతున్నాయి. ‘‘దేశవ్యాప్తంగా ఉగ్రదాడిపై ఆగ్రహం వ్యక్తమవుతోంది. పాకిస్థాన్‌తో క్రికెట్ సంబంధాలు వద్దనే డిమాండ్లూ వస్తున్నాయి. ఇదే విషయంపై బీసీసీఐ టాప్ ఆఫీస్ బేరర్ ఒకరు ప్రస్తావించారు. చాలా సున్నితమైన అంశం కాబట్టి చర్చించి నిర్ణయాలు తీసుకోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకైతే అలాంటి వార్తల్లో నిజం లేదని భావిస్తున్నా. మున్ముందు ఏం జరుగుతుందో చెప్పలేం’’ అని బీసీసీఐ అధికారి పేర్కొన్నారు.

**ఇవి ఐసీసీ టోర్నీలు..**

ఈ ఏడాది ఇప్పటికే ఛాంపియన్స్ ట్రోఫీ జరిగిన సంగతి తెలిసిందే. దీనికి పాకిస్థాన్ ఆతిథ్యం ఇచ్చింది. టీమ్ఇండియా మ్యాచులన్నీ దుబాయ్ వేదికగానే నిర్వహించారు. చివరికి భారత జట్టే ఛాంపియన్‌గా నిలిచింది. ఇక పురుషుల విభాగంలో ఈ సంవత్సరం ఐసీసీ ఈవెంట్ లేదు. వచ్చే ఏడాది టీ20 ప్రపంచ కప్ ఉంది. ఐసీసీ టోర్నీ కాకపోయినా ఆసియా కప్ కూడా అభిమానులను ఆకట్టుకొనే టోర్నీనే. భారతే ఆతిథ్యం ఇవ్వనుంది. ఈ మ్యాచులను తటస్థ వేదికపై నిర్వహించాలని బీసీసీఐ ఏసీసీ భావిస్తున్నాయి.

## నా కుటుంబాన్నీ వదలట్లేదు : పాక్ అథ్లెట్‌కు ఆహ్వానంపై నీరజ్ చోప్రా ఆవేదన

పాకిస్థాన్ జావెలిన్ త్రో స్టార్ అర్షద్ నదీమ్‌ను భారత్‌కు ఆహ్వానించడంపై భారత జావెలిన్ హీరో నీరజ్ చోప్రా విమర్శలు ఎదుర్కొంటున్నాడు. పహల్గాం ఘటన నేపథ్యంలో పాక్‌పై సర్వత్రా ఆగ్రహం వ్యక్తమవుతోన్న సంగతి తెలిసిందే. ఇలాంటి సమయంలో పాక్ అథ్లెట్‌ను ఆహ్వానించాల్సిన అవసరం లేదని పలువురు అభిప్రాయపడ్డారు. మే నెలలో బెంగళూరు వేదికగా ఎన్‌సీ క్లాసిక్ జావెలిన్ ఈవెంట్ జరగనుంది. ఈక్రమంలో తనపై వస్తున్న విమర్శలకు నీరజ్ చోప్రా స్పందించాడు. చోప్రా కూడా ఆర్మీకి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. ఈసందర్భంగా తన కుటుంబం పైనా అసభ్యకరమైన వ్యాఖ్యలు చేస్తున్నారంటూ ఆవేదన వ్యక్తంచేశాడు. ‘‘సాధారణంగా నేను తక్కువగా మాట్లాడతా. అలాగని తప్పు అని భావించిన వాటికి వ్యతిరేకంగా మాట్లాడను అనే అర్థం కాదు. దేశంపై నా ప్రేమ విషయానికొస్తే ఏమాత్రం వెనకడుగు వేయను. అలాగే నా కుటుంబంపై గౌరవంగా ఉంటా. నీరజ్ చోప్రా క్లాసిక్ ఈవెంట్‌కు అర్షద్ నదీమ్‌ను ఆహ్వానించడంపై చాలామంది నాపై వ్యాఖ్యలు చేశారు. అందులో చాలావరకు అసభ్యకరమైనవి ఉన్నాయి. వారు నా కుటుంబాన్ని కూడా వదల్లేదు. నేను అథ్లెట్‌గానే అర్షద్‌ను ఆహ్వానించాను తప్ప, ఇందులో మరే ఉద్దేశం లేదు. ఎన్‌సీ క్లాసిక్ లక్ష్యం అత్యుత్తమ అథ్లెట్లను భారత్‌కు తెప్పించడమే. ప్రపంచవ్యాప్త క్రీడా కార్యక్రమాలను నిర్వహించగలమని చెప్పేందుకే. ఇదంతా సోమవారానికి ముందే జరిగింది. పహల్గాంలో ఉగ్రదాడికి ముందే ఇలాంటి నిర్ణయం తీసుకున్నాం. ఆ తర్వాత 48 గంటల్లో చాలా మార్పులు జరిగాయి.

# సినిమా

## లుక్.. కిక్

నందమూరి కల్యాణ్ రామ్ ‘అమిగోస్’ చిత్రంతో టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇచ్చిన కన్నడ బ్యూటీ ఆషికా రంగనాథ్. ఫస్ట్ మూవీతోనే మంచి గుర్తింపు సంపాదించుకున్న ఈచిన్నది.. తన అందం, అభినయంతో ఆకట్టుకుంది. ఆ తర్వాత కింగ్ నాగార్జునతో నా సామిరంగలో నటించి తెలుగు ప్రేక్షకుల మనసు గెలుచుకుంది. కన్నడలో మదగజ, అవతార పురుష, గరుడ వంటి చిత్రాల్లో నటించిన ఆషికాకు.. తక్కువ సమయంలో ఇండస్ట్రీలో స్టార్ స్టేటస్ వచ్చేసింది. అలాగే స్టార్ హీరోల సరసన చాన్స్ కొట్టేసింది. రీసెంట్‌గా స్టార్ హీరో సిద్ధార్థ్ సరసన ‘మిస్ యూ’లోనూ అలరించింది. ప్రస్తుతం ఆషికా మెగాస్టార్‌చిరంజీవి నటిస్తున్న విశ్వంభర చిత్రంలో నటిస్తోంది. ఇదిలా ఉంటే.. నిత్యం సోషల్ మీడియాలో ఈ చిన్నది చాలా యాక్టివ్‌గా ఉంటుంది. రెగ్యులర్‌గా ఫొటోలు, వీడియోలు పంచుకుంటూ అభిమానులను అలరిస్తుంది. తన గ్లామర్ డోస్‌తో అమాంతం కుర్రకారును రెచ్చగొడుతున్న ఈముద్దుగుమ్మ తాజాగా ఇన్‌స్టా వేదికగా కొన్ని ఫొటోలు షేర్ చేసింది. అందులో ట్రెడీషనల్ వేర్‌లో మెస్మరైజ్‌చేసింది. ఫ్రెండ్స్‌తో ఎంజాయ్ చేస్తూ.. సెల్ఫీలు తీసుకున్న పిక్స్‌ను పోస్ట్‌చేసింది.. ‘పెళ్లిలో వింతలు.. నా లెన్స్‌లో ఈ లుక్ ఐకిక్.. మేకప్, హెయిర్ & స్టైలింగ్ మీదే’ అనే క్యాప్షన్ అటాచ్‌చేసింది. దీంతో ఈ పోస్ట్ నెట్టింట వైరల్‌గా మారింది.





## కల్కికి దీనికి ఏ సంబంధం లేదు

### ఆసక్తికరంగా కలియుగమ్ ట్రైలర్

శ్రద్ధా శ్రీనాథ్, కిశోర్ ప్రధానపాత్రల్లో నటించిన చిత్రం ‘కలియుగమ్ 2064’. ప్రమోద్ సుందర్ దర్శకత్వంలో ఈమూవీ రూపొందింది. ఆర్.కె. ఇంటర్నేషనల్ బ్యానర్‌పై కె.ఎస్. రామకృష్ణ నిర్మించారు. తమిళ, తెలుగు భాషల్లో తెరకెక్కిన ఈ చిత్రం మే 9న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా దీని తెలుగు ట్రైలర్‌ను రిలీజ్ చేశారు మేకర్స్. 2064లో మనుషులు ఎలా ఉంటారో ఇందులో చూపించారు. భవిష్యత్తులో మానవులు ఆహారం, నీరు కోసం ఎలాంటి ఇబ్బందులు పడతారు? వంటి విషయాలను చూపిస్తూ ట్రైలర్ ఆసక్తికరంగా సాగింది. కొందరు మనుషులు ఆహారం కోసం తిప్పలు పడుతుంటే, మరికొందరు మాత్రం ఆయుధాలు పట్టి వారిపై పెత్తనం చెలాయిస్తూ ఉంటారు. సెటప్, సీన్స్, విజువల్స్ అదిరిపోయాయి. ‘కల్కికి దీనికి ఏ సంబంధం లేదు’ అనే డైలాగ్ ట్రైలర్ లో వినిపించడం విశేషం.

## భయం వెంటాడుతోంది

ఇటీవల ‘డ్రాగన్’ మూవీతో ప్రేక్షకుల ముందుకు వచ్చి బ్లాక్ బస్టర్ హిట్‌ను తన ఖాతాలో వేసుకున్న బ్యూటీ అనుపమ పరమేశ్వరన్. ప్రస్తుతం ఈ రింగుల జుట్టు సుందరి బైసన్, పరదా, జేఎస్‌కే, పెట్ డిటెక్టివ్ వంటి సినిమాల్లో నటిస్తూ ఫుల్ బిజీ బిజీగా గడుపుతోంది. తాజాగా అనుపమ, బెల్లంకొండ సాయి శ్రీనివాస్‌కాంబోలో కొత్త ప్రాజెక్ట్ తెరకెక్కనుంది. ‘బీఎస్ఎస్ 11’ వర్కింగ్ టైటిల్. కౌశిక్ పెగళ్లపాటి దర్శకత్వంలో రాబోతున్న ఈ సినిమాను షైన్ స్క్రీన్స్, అర్చన ప్రజెంట్స్ బ్యానర్స్‌పై సాహు గారపాటి నిర్మిస్తున్నారు. సామ్ సీఎస్ తో పాటూ చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నాడు. అయితే ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ ఈనెల 27న రాబోతున్నట్లు తెలుపుతూ ఇన్‌స్టాగ్రామ్ ద్వారా ఆసక్తికర పోస్ట్ పెట్టింది అనుపమ. ఈ ప్రీ లుక్ పోస్టర్ లో సువర్ణమాయ అని ఓ రేడియో ఆఫీస్ ముందు ఓ వ్యాన్ తగలబడిపోతుంది. ఎఫ్ఎమ్ ఆర్ 919 దగ్గర పాయింట్ బార్ ఉన్న ఈ పోస్టర్‌ప్రేక్షకుల్లో క్యూరియాసిటీని పెంచుతోంది. అనుపమ ఆ పోస్ట్ ను షేర్ చేస్తూ ‘మిమ్మల్ని ఓ భయంకరమైన విషయం వెంటాడుతోంది’ అంటూ పవర్ ఫుల్ క్యాప్షన్‌ను యాడ్‌చేసింది.





## హిందువులందరికీ సారీ

జమ్ముకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన భీకర ఉగ్రదాడి తన గుండెని ఎంతగానో కలిచివేసిందని ప్రముఖ నటి హీనా ఖాన్ పేర్కొంది. స్వయంగా కశ్మీర్‌కు చెందిన ఆమె, ఈ ఘటనను ‘ఒక చీకటి రోజు’గా అభివర్ణించింది. ఈ భయంకర ఘటనను ఖండిస్తూ.. భారతదేశంలోని హిందువులందరికీ క్షమాపణలు తెలిపింది. ‘ఈ దాడిలో అమాయకుల ప్రాణాలు పోయాయి. వారికి నా హృదయపూర్వక సంతాపం తెలియజేస్తున్నాను. ఇది మానవత్వానికి మచ్చ కలిగించిన రోజు. తమను తాము ముస్లింలుగా చెప్పి.. ఎదుటి వారిపై కరుణ చూపకుండా కాల్పులు జరిపిన విధానం భయంకరమైనది. దీన్ని ఖండిస్తున్నాను. అలాగే ఓ ముస్లింగా సిగ్గు పడుతున్నాను. ఇండియాలో ఉన్న హిందువులందరికీ, నా తోటి భారతీయలకు క్షమాపణలు చెబుతున్నాను. ఈ దాడిలో మరణించిన వారి కుటుంబసభ్యుల కోసం ప్రార్థిస్తున్నాను. కశ్మీర్‌లో గతంతో పోలిస్తే ఇప్పుడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. యువ కశ్మీరీల హృదయాల్లో భారతదేశంపై విశ్వాసం ఉప్పొంగుతోంది. ప్రజలంతా ఐకమత్యంతో ఉంటున్నారు. ఇది భారత్‌కు ఎంతో క్లిష్ట సమయం అందరం కలిసి మన దేశానికి మద్దతివ్వాలి. ఇప్పుడు రాజకీయాలు చేయొద్దు. మతాలు, కులాల కంటే ముందు మనమందరం భారతీయులం’ అని గుర్తు చేసింది. ప్రస్తుతం హీనా ఖాన్ చేసిన ఈ పోస్ట్ సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతోంది. నెటిజన్లు ఆమెను ప్రశంసలతో ముంచెత్తుతున్నారు. ‘అందరూ మీలా ఆలోచిస్తే దేశంలో ఎలాంటి అల్లర్లు ఉండవు’ అంటూ కామెంట్స్ చేస్తున్నారు.





సంయుక్త మీనన్ ఇన్‌స్టాగ్రామ్ ఫోటోలు ఆమె స్టైల్ క్వీన్ అని నిరూపించాయి ఆమె స్టైల్, గాంభీర్యం మరియు ఆకర్షణ ప్రతి లుక్‌ను ప్రత్యేకంగా చేస్తాయి. ”



శ్రీనిధి శెట్టి చీరలు మరియు ఆధునిక దుస్తులలో చాలా అందంగా కనిపిస్తుంది అభిమానులు ఆమె అందమైన చీర లుక్స్‌ను ఇష్టపడతారు. ప్రతి చిత్రంలో ఆమె చక్కదనం ఆమెకు భారతీయ దుస్తులను ఎలా అందంగా ధరించాలో తెలుసని రుజువు చేస్తుంది. ”

Printed, Published by Mohammed Murthuza. Printed at Vivek Art Printers APHP SHOP NO.12, OSMANIA UNVERSITY ROAD,HYDERABAD. PUBLISHED ROOM NO.10, Ground Flour, Budha Bhavan, M.G.Road, Secunderabad -03. Ali Publication, Hyderabad. www.samayam.net Mobile No. 98660 19778, 89789 60131.